నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

కీవ్‌ను చుట్టుముడుతున్న రష్యా.. మరింత చేరువగా బలగాలు

కీవ్, మార్చి 11:: ఉక్రెయిన్ రాజధాని కీవ్ దిశగా కదులుతున్న రష్యా సేనలు మరింత చేరువయ్యాయి. గడిచిన 24 గంటల్లో రష్యా బలగాలు కీవ్ దిశగా అయిదు కిలోమీటర్లు ముందుకు కదిలినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. రష్యా సైన్యం భారీ కాన్వాయ్‌తో కీవ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కీవ్ శత్రుదుర్భేధ్యంగా మారింది. రష్యా సేనల్ని అడ్డుకునేందుకు ఉక్రెయిన్ ఆర్మీతో పాటు నగర ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు. వాయవ్య దిశ నుంచి కీవ్‌కు వస్తున్న రష్యా దళాలు మరో 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అమెరికా అధికారులు చెప్పారు. ఇక ఈశాన్య దిశ నుంచి వస్తున్న రష్యా బలగాలు కీవ్ నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఉత్తర ప్రాంత నగరం చెర్నిహివ్ ప్రస్తుతం ఒంటరి అయినట్లు చెప్పారు. ఉక్రెయిన్‌పై దాడి మొదలైన నాటి నుంచి ఇప్పటి వరకు రష్యా 775 మిస్సైళ్లను ఫైర్ చేసినట్లు అమెరికా చెప్పింది. ఆ మిస్సైళ్లలో అన్ని రకాలు ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణ పౌరులే ఆయుధాలతో కీవ్ నగరాన్ని శత్రుదుర్భేద్యంగా మార్చినట్లు కీవ్ మేయర్ తెలిపారు.

హైదరాబాద్ శనివారం 12-3-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 184 పేజీలు: 4 వెల: రూ.1/-

ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నను సన్మానించిన సీజేఐ ఎన్వీ రమణ

న్యూఢిల్లీ, మార్చి 11:: సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణను ప్రముఖ కవి, టీఆర్ఎస్ ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న కలిశారు. శుక్రవారం సాయంత్రం గోరెటి వెంకన్న కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణను వెంకన్న మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించిన గోరెటి వెంకన్నను ఎన్వీ రమణ అభినందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సీజేఐకి వెంకన్న వల్లంకి తాళం కవితా సంపుటిని బహుకరించారు. ఎన్వీ రమణ అభ్యర్థన మేరకు వెంకన్న అడవి తల్లిపై పాటను పాడి వినిపించారు.

ఆడిట్ నివేదికను తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించిన కాగ్

హైదరాబాద్, మార్చి 11:భారత రాజ్యాంగం లోని 151(2)వ అధికరణాన్ని అనుసరించి భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ రాష్ట్ర ప్రభుత్వ పద్దులపై తన 'ఆడిట్ నివేదికల'ను రాష్ట్ర గవర్నర్ కు సమర్పించాల్సి ఉంటుంది. గౌరవ గవర్నరు ఈ నివేదికలను రాష్ట్ర శాసన సభ ముందు ఉంచేలా చూస్తారు.

2021 మార్చితో ముగిసిన సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక స్థితి, పద్దులు, బడ్జెట్ ప్రక్రియలకు సంబంధించి ఆడిట్ వ్యాఖ్యలు, పరిశీలనలతో కూడిన 'రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల'పై భారత కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ నివేదికలను (ఇంగ్లీషు మరియు తెలుగులో) తెలంగాణ రాష్ట్ర శాసన సభ లో ప్రవేశపెట్టడం కోసం 2022 మార్చి 10వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం జరిగింది.

మార్చి 16న భగవంత్ మాన్ ప్రమాణ స్వీకారం

చండీగఢ్, మార్చి 11:: పంజాబ్‌లో ఆప్ ఘన విజయం సాధించడంతో ముఖ్యమంత్రి పదవికి లైన్ క్లియన్ చేసుకున్న ఆప్ నేత భగవంత్ మాన్.. మార్చి 16న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ప్రకటించారు. రాజ్ భవన్‌లో కాకుండా భగత్ సింగ్ పుట్టిన ఖట్కర్ కాట్‌లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని ఎన్నికల ఫలితాల విడుదల అనంతరమే భగవంత్ మాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రమాణ స్వీకార తేదీ కూడా ప్రకటించడంతో ఖట్కర్‌లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక మార్చి 13న అమృత్‌సర్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయోత్సవ ర్యాలీ తీయనుంది. దీనికి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

ఇవి కూడా చదవండిఎఎజీణవ అజీజూబితినీని పంజాబ్‌ను ఊడ్చేసిన ఆప్‌ఇకపోతే, గురువారం ఫలితాలు విడుదల అనంతరం భగవంత్ మాన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో బాబాసాహేబ్ అంబేద్కర్, షహీద్ భగత్ సింగ్ ఫొటోలు మాత్రమే ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ ఆఫీసుల్లో ఇకపై ముఖ్యమంత్రుల ఫొటోలు కూడా ఉండవని స్పష్టం చేశారు. వాటి స్థానంలో స్వాతంత్ర సమరయోధుల ఫొటోలు ఉంటాయని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చుతానని భగవంత్ మాన్ వెల్లడించారు. 117 నియోజకవర్గాలు ఉన్న పంజాబ్ అసెంబ్లీలో ఆప్ 92 స్థానాలు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది.

సినిమా,టెలివిజన్ రంగంలో మహిళల పై వేధింపుల నివారణకు సబ్ కమిటీ

హైదరాబాద్, మార్చి 11: సినిమా, టెలివిజన్ రంగంలో పనిచేస్తున్న మహిళలపై జరుగుతున్న వేధింపులను అరికట్టడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక సబ్ కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ ఇచ్చే నివేదికను బట్టి ప్రభుత్వం తగిచ చర్యలు తీసుకోనుంది. కాగా శుక్రవారం సబ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివ'ద్ధి సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అవరవిందకుమార్ తో సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించింది. ఈ కమిటీ రూపొందించే నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి అందజేయనుంది. ఈ సమావేశంలో సభ్యులు సునీత, వసుధా నాగరాజు, ప్రీతినిగమ్, సత్యవతి, సుమిత్ర, టీఎస్ ఎఫ్ డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, పోలీసు, కార్మికశాఖ, మహిళా,శిశు సంఓ?మశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



కలం పేరుంది - బిడబలనులను
తొలుగ నేడింక నాకి లేరన వానిన
పేరియుటో స్తుతియించెద
కూరియు మీరంగ "రాజగోపాల్రావు"న !!

(మార్చి 12 నేత బొడ్డేపల్లి రాజగోపాల్రావు జయంతి....)

సెల్: 949[illegible]

ఏప్రిల్ 26 నుంచి సీబీఎస్ఈ టర్మ్-2 పరీక్షలు

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) టర్మ్ 2 పరీక్షలు ఏప్రిల్ 26 నుంచి జరుగనున్నాయి. 10, 12 తరగతులకు బోర్డు పరీక్షల షెడ్యూల్‌ను సీబీఎస్ఈ శుక్రవారం ప్రకటించింది. ఉదయం 10.30 గంటల నుంచి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపింది. మరో 26 దేశాల్లో కూడా బోర్డు పరీక్షలు జరుగనున్నాయని, దీంతో ఈ సమయానికి ముందుగా పరీక్షలను నిర్వహించడం వీలు కాదని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈసారి బోర్డు పరీక్షలు రెండు షిఫ్ట్‌ల్లో జరుగవని వెల్లడించింది.

మరోవైపు జేఈఈ మెయిన్స్ వంటి ఇతర పోటీ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని పరీక్షల షెడ్యూల్‌ను రూపొందించినట్లు సీబీఎస్ఈ తెలిపింది. సుమారు 35 వేల సబ్జెక్టులు ఉండటంతో ఏ రెండు సబ్జెక్టుల పరీక్షలు ఒకే రోజు ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు వివరించింది. పరీక్షల ప్రిపరేషన్‌కు చాలా సమయం ఉన్నందున విద్యార్థులు ఆ మేరకు ప్లాన్ చేసుకోవాలని సూచించింది. మరిన్ని వివరాల కోసం సీబీఎస్ఈ వెబ్‌సైట్ చూడాలని పేర్కొంది.

కాగా 10, 12 తరగతి పరీక్షల నమూనాలో ఎలాంటి మార్పులు ఉండబోవని జనవరిలోనే సీబీఎస్ఈ ప్రకటించింది. కరోనా నేపథ్యంలో గత ఏడాది జూలైలో ప్రకటించిన ప్యాటర్న్ ప్రకారమే టర్మ్-2 పరీక్షలు జరుగుతాయని చెప్పింది. సిలబస్ విషయంలో కూడా క్లారిటీ ఇచ్చింది. కరోనా పరిస్థితుల వల్ల టర్మ్-2 పరీక్షల కోసం సిలబస్‌ను హేతుబద్ధీకరించినట్లు పేర్కొంది.

అయితే కరోనా పరిస్థితుల నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరంలో బోర్డు పరీక్షలను రెండు టర్మ్‌లలో సీబీఎస్ఈ నిర్వహిస్తున్నది. గత ఏడాది నవంబర్‌లో టర్మ్ 1 పరీక్షలు జరిగాయి.

వాలంటీర్ ఫైటర్లకు పుతిన్ వెల్కమ్.. ఉక్రెయిన్ మృతుల్లో పౌరులే అధికం

న్యూఢిల్లీ, మార్చి 11: రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇష్టపూర్వంగా రష్యా దళాలకు సహకరించాలనుకున్నవారిని ఉక్రెయిన్‌కు పంపేందుకు పుతిన్ ఆదేశాలు జారీ చేశారు. వాలంటీర్ ఫైటర్లకు అనుమతి ఇవ్వాలన్న అంశంపై ఆయన సమావేశం నిర్వహించారు. ఆ మీటింగ్‌లో వాళ్లకు అనుమతి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రష్యా బలగాలకు అండగా పోరాడేందుకు మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో సుమారు 16వేల మంది వాలంటీర్లు ఉన్నట్లు రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగూ తెలిపారు.

రష్యా తరపున పోరాటం చేసేందుకు సిరియా ప్రభుత్వ దళాలు సిద్ధంగా ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గతంలో సిరియా అధ్యక్షుడు బాషర్ అల్ అసద్‌కు అండగా రష్యా బలగాలు సహకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిరియా సాయం రష్యా తీసుకుంటుందో ఏమో అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

మరోవైపు రష్యా చేస్తున్న దాడులతో సైనికుల కన్నా ఎక్కువ సంఖ్యలో సాధారణ ప్రజలు మృతిచెందినట్లు ఉక్రెయిన్ రక్షణ మంత్రి ఒలెక్సీ రెజ్నికోవ్ తెలిపారు. ఈ విషయాన్ని కీవ్ ప్రజలే కాదు.. యావత్ ప్రపంచం గమనించాలని ఆయన అన్నారు. తాజాగా పశ్చిమ ప్రాంతంలో ఉన్న నగరాలపై రష్యా దాడి చేస్తున్న నేపథ్యంలో ఉక్రెయిన్ ఈ ఆరోపణ చేసింది.

ఆ ప్యాథోజెన్స్‌ను నాశనం చేయండి.. ఉక్రెయిన్‌ను కోరిన డబ్ల్యూహెచ్‌వో

జెనీవా, మార్చి 11:: రష్యా దాడితో సతమతం అవుతున్న ఉక్రెయిన్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహా ఇచ్చింది. పరిశోధనలు చేస్తున్న ల్యాబ్స్‌లో ఉన్న ప్రమాదకర వ్యాధికారక ప్యాథోజెన్స్‌ను నాశనం చేయాలని ఉక్రెయిన్‌ను డబ్ల్యూహెచ్‌వో కోరింది. ఒకవేళ పరిశోధనశాలలపై దాడులు జరిగితే, దాని వల్ల ఆ హానికరమైన ప్యాథోజెన్స్ పెను విషాదాన్ని మిగిల్చే అవకాశాలు ఉన్నట్లు డబ్ల్యూహెచ్‌వో ఆందోళన వ్యక్తం చేసింది.

ఇతర దేశాల తరహాలోనే ఉక్రెయిన్‌లో పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలు ఉన్నాయి. అక్కడ ప్రమాదకరమైన వ్యాధుల గురించి అధ్యయనం చేస్తున్నారు. మనుషులు, జంతువులకు సోకే రోగాలపై స్టడీ జరుగుతోంది. కోవిడ్19 గురించి కూడా ఉక్రెయిన్ ల్యాబ్స్‌లో పరిశోధనలు జరుగుతున్నట్లు డబ్ల్యూహెచ్‌వో చెప్పింది. కొన్ని ల్యాబ్‌లకు అమెరికా, ఈయూ, డబ్ల్యూహెచ్‌వో నుంచి కూడా నిధులు అందుతున్నాయి.

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో వ్యాధికారక క్రిములపై పరిశోధనలు చేస్తున్న ల్యాబ్స్‌పై దృష్టి పెట్టాల్సి వస్తోంది. అమెరికా ఆధీనంలో ఉన్న జీవ, రసాయనిక ఆయుధాల కేంద్రాలు ఉక్రెయిన్‌లో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సలహా ఇచ్చింది.

రాష్ట్రాల ఎన్నికల ఆధారంగా 2024ను డిసైడ్ చేయలేరు: ప్రశాంత్ కిషోర్

హైదరాబాద్, మార్చి 11:2024 తీర్పును ప్రజలు 2022లోనే వెలువరించినట్లు ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తప్పుపట్టారు. తాజాగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయం తర్వాత నిన్న ప్రధాని మోదీ ఆ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అయితే ఆ సమయంలో ప్రధాని చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షాలపై సైకాలజికల్ అడ్వాంటేజ్ తీసుకోవడానికి చేసినవేనన్నారు.

ఇవాళ తన ట్విట్టర్‌లో స్పందించిన ప్రశాంత్ కిషోర్.. 2024 లోక్‌సభ ఎన్నికల పోరు ఆ ఏడాదిలోనే డిసైడ్ అవుతుందని, కానీ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల ఆధారంగా 2024ను నిర్ణయించలేరన్నారు. ఈ విషయం సాహెబ్‌కు తెలుసు అని, కానీ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల ఆధారంగా తమ పార్టీ వైపు అందర్నీ మళ్లించేందుకు ప్రధాని ఓ తెలివైన ప్రయత్నం చేస్తున్నారని, ప్రతిపక్షాలపై నిర్ణయాత్మక సైకాలజికల్ అడ్వాంటేజ్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలకు జనం ఆకర్షితులు కావొద్దు అని, తప్పుదోవ పట్టించే రీతిలో ఆ వ్యాఖ్యలు ఉన్నట్లు ప్రశాంత్ కిషోర్ తన ట్వీట్‌లో తెలిపారు.

ఆందోళన అవసరం లేదు.. కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారు : డా. ఎంవీ రావు

హైదరాబాద్, మార్చి 11: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారని, ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యశోద ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ఎంవీ రావు స్పష్టం చేశారు.

సీఎంకు ఏటా ఫిబ్రవరిలో సాధారణ చెకప్ చేస్తామని చెప్పారు. గత రెండు రోజుల నుంచి బలహీనంగా ఉన్నట్లు సీఎం చెప్పారు. ఎడమ చేయి, ఎడమ కాలు కొంచెం నొప్పిగా ఉందన్నారు.

ఈ నేపథ్యంలో కేసీఆర్‌కు సాధారణ పరీక్షలతో పాటు ప్రివెంటివ్ చెకప్ కింద మరికొన్ని పరీక్షలు నిర్వహించామని డాక్టర్ ఎంవీ రావు పేర్కొన్నారు. కేసీఆర్‌కు సిటీ స్కాన్, యాంజియోగ్రామ్ పరీక్షలు చేశామన్నారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉందని ఎంవీ రావు స్పష్టం చేశారు.

స్వల్ప అస్వస్థతకు గురైన కేసీఆర్ తన కుటుంబ సభ్యులతో శుక్రవారం ఉదయం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి చేరుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఆయనకు యాంజియోగ్రామ్, సిటీ స్కాన్‌తో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. కేసీఆర్‌కు యాంజియోగ్రామ్ పరీక్షలు పూర్తయినట్లు ఎంవీ రావు స్పష్టం చేశారు. యాంజియోగ్రామ్ టెస్ట్ నార్మల్‌గా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఎలాంటి బ్లాక్స్ లేవని డాక్టర్లు తెలిపారు.

కేసీఆర్ వెంట ఆయన సతీమణి శోభ, కుమారుడు కేటీఆర్, మనుమడు హిమాన్షు, కూతురు కవిత, అల్లుడు అనిల్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ సంతోష్ కుమార్‌తో పాటు పలువురు ఉన్నారు.

సీఎం కేసీఆర్‌కు వారం రోజుల పాటు విశ్రాంతి అవసరం : యశోద వైద్యులు

హైదరాబాద్, మార్చి 11:రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ఎలాంటి గుండె సంబంధిత సమస్యలు లేవని యశోద ఆస్పత్రి వైద్యులు ఫిజిషీయన్ ఎంవీ రావు, కార్డియాలజిస్ట్ ప్రమోద్ కుమార్ స్పష్టం చేశారు. పలు రకాల వైద్య పరీక్షల అనంతరం కేసీఆర్‌కు సర్వైకల్ స్పాండిలోసిస్ అని నిర్ధారించామని వారు పేర్కొన్నారు. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని ముఖ్యమంత్రికి సూచించామని వైద్యులు తెలిపారు.

కేసీఆర్‌కు వైద్య పరీక్షలు ముగిసిన అనంతరం యశోద వైద్యులు మీడియాతో మాట్లాడారు. గత రెండు రోజుల నుంచి వీక్‌గా ఉన్నానని తెలిపినట్లు డాక్టర్ విషు రెడ్డి పేర్కొన్నారు. ఎడమ చేయి నొప్పిగా ఉందని చెప్పారు. హాస్పిటల్‌కు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించాం. దీంతో కేసీఆర్ యశోదకు వచ్చారు. ఫిజిషీయన్ డాక్టర్ ఎంవీ రావు, కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రమోద్ రావు కలిసి కేసీఆర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారని డాక్టర్ విషు రెడ్డి (చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, యశోద హాస్పిటల్) తెలిపారు.గత రెండు రోజుల నుంచి అలసటగా ఉన్నట్లు మాకు చెప్పారు. ఇవాళ ఉదయం ఎడమ చేయి నొప్పిగా ఉందని చెప్తే ప్రగతి భవన్‌కు వెళ్లి పరిశీలించాం. మా సూచన మేరకు ఆస్పత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. యాంజియోగ్రామ్ పరీక్షలు నిర్వహించాం. ఎలాంటి బ్లాక్స్ లేవని తేలింది. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారు. అలాగే ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు కూడా నిర్వహించాం. హార్ట్ ఫంక్షన్ కూడా బాగుంది. హార్ట్‌కు సంబంధించిన రక్త పరీక్షలు కూడా నిర్వహించాం. ఆ రిపోర్ట్స్ కూడా నార్మల్‌గానే ఉన్నాయి. గుండెకు సంబంధించి ఎలాంటి సమస్య లేకపోవడంతో.. ఎడమ చేయి నొప్పి ఎందుకు వచ్చిందనే విషయం తెలుసుకునేందుకు మెడకు, బ్రెయిన్‌కు సంబంధించి ఎంఆర్ఐ టెస్టులు కూడా చేశాం. ? కార్డియాలజిస్ట్ ప్రమోద్ కుమాంకేసీఆర్ ఉదయం 8 గంటలకు ఫోన్ చేసి నీరసంగా ఉందని తెలిపారు. ఎడమ చేయి లాగుతుందని చెప్పారు. దీంతో నేను, ప్రమోద్ రావు ప్రగతి భవన్‌కు వెళ్లి కేసీఆర్ ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నాం. ప్రివెంటివ్ చెకప్‌లో భాగంగా ఆస్పత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించాం. యాంజియోగ్రామ్ పరీక్షల తర్వాత బ్రెయిన్, స్పైన్‌కు సంబంధించి ఎంఆర్ఐ పరీక్షలు నిర్వహించాం. అదృష్టవశాత్తు కేసీఆర్‌కు ఎలాంటి కార్డియో ప్రాబ్లం లేదు. ఎంఆర్ఐ బ్రెయిన్ రిపోర్టు కూడా నార్మల్‌గానే ఉంది. ఎంఆర్ఐ సర్వైకల్ స్పైన్‌లో కొంచెం స్పాండిలోసిస్ ఉంది. ఇది వయసుతో పాటు వస్తుంది. కేసీఆర్ ఎక్కువగా వార్తా పత్రికలు చదువుతుంటారు. ఐ పాడ్ కూడా చూస్తుంటారు.. దీంతో మెడ నొప్పి కారణంగా ఎడమ చేయిలో నొప్పి వచ్చింది. అన్ని రకాల పరీక్షలు నిర్వహించాం. అన్ని బాగానే ఉన్నాయి. బీపీ, షుగర్ కంట్రోల్‌లోనే ఉన్నాయి. ఆరోగ్యంగా ఉన్నారు. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించాం. ప్రతి ఏడాది కేసీఆర్‌కు ప్రివెంటివ్ చెకప్ చేస్తామన్నారు. కేసీఆర్‌ను సాయంత్రం 3 - 4 గంటల మధ్యలో డిశ్చార్జి చేస్తామని ఫిజిషీయన్ ఎంవీ రావు అన్నారు.

వచ్చే నెల నుంచి కొత్త పెన్షన్లు : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 11:వచ్చే నెల నుంచి కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నామని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్‌లో నూతనంగా నిర్మించిన వైకుంఠధామాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌తో పాటు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ మాట్లాడారు. ఈరోజు ఉప్పల్‌లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గతేడాది వర్షాలు బాగా కురిసినప్పుడు చాలా ఇబ్బంది పడ్డాం. ప్రతి నీటి మురికి చుక్కను మూసీలోకి వదిలేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉప్పల్ వద్ద ట్రాఫిక్ బాగా పెరిగిపోతోంది. దీంతో అక్కడ ఫ్లై ఓవర్లు, స్కైవేలు కడుతున్నామని తెలిపారు. ఉప్పల్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో రూ. 35 కోట్ల స్కై వాక్‌ను నిర్మిస్తున్నాం. దాన్ని వచ్చే నెలలోనే ప్రారంభిస్తామన్నారు. ఉప్పల్‌లో శిల్పారామం ఏర్పాటు చేసి, ఈ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. సంక్షేమంలో కూడా ఎలాంటి లోటు రాకుండా చూసుకుంటున్నాం. వచ్చే నెల నుంచి కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నాం. మన బస్తీ మన బడి కింద ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. ఈ జూన్ నుంచే ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడుతున్నామని చెప్పారు. హైదరాబాద్‌కు నలుమూలాల వెయ్యి పడకల ఆస్పత్రులను నిర్మించబోతున్నామని స్పష్టం చేశారు. పేదలకు అవసరమైన విద్య, వైద్య, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

జాగ ఉండి ఇల్లు కట్టుకునే వారికి రూ. 3 లక్షలు ఇస్తామన్నారు. ఈ ఏడేండ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 90 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. అన్ని వర్గాలకు, కులం, మతం అనే పంచాయితీ లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. వచ్చే నెలలో చర్లపల్లిలో ఆర్‌యూబీ పూర్తి చేసి ప్రారంభిస్తామని కేటీఆర్ తెలిపారు.

భూసమస్యల పరిష్కారం కోసమే సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చారు : మంత్రి వేముల

హైదరాబాద్, మార్చి 11: భూసమస్యల పరిష్కారం కోసమే సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకొచ్చారని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. శాసనసభలో రెవెన్యూ బిల్లులపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ప్రశాంత్ రెడ్డి సమాధానం తెలిపారు.

1.52 కోట్ల ఎకరాల వ్యవసాయ భూములు ధరణిలో నమోదు చేశాం. ధరణి ద్వారా పారదర్శకంగా సేవలు అందిస్తున్నాం. ధరణి పోర్టల్ ఆధారంగానే రైతుబంధు ఇస్తున్నాం. కేవలం 15 నిమిషాల్లోనే భూముల క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. రిజిస్ట్రేషన్ల ద్వారా 11 వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వస్తోంది. 32 రకాల ట్రాన్సాక్షన్స్ ధరణి పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి. ఏడేళ్లలో రిజిస్ట్రేషన్లకు సంబంధించి 18 లక్షల ట్రాన్సాక్షన్లు జరిగాయి. కరోనా కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మొండిచేయి చూపించింది. హైదరాబాద్‌లో వరదలు వచ్చినప్పుడు రిలీఫ్ ఫండ్ ఇవ్వడంలో కేంద్రం విఫలం అయింది.. అని మంత్రి వేముల మండిపడ్డారు.

ఆహ్వానం! జి.ఆర్. ట్రస్ట్ !!

"ఒకే ఒక ఆకాశం" కవితా సంపుటి పుస్తకావిష్కరణ

గుర్రాల రమణమ్మ స్మారక సాహితీ అవార్డుల సభ 2020-2022

శ్రీమతి గుర్రాల రమణమ్మ

ఉ॥ గం॥ 9.30 ని॥లకి కవితా సంపుటి సభ
మధ్యాహ్నం 2.00 గంటలకి అవార్డుల సభ

తేది : మార్చి 13, ఆదివారం ఉ॥ గం॥ 9.30 ని॥లకు
వేదిక : I.M.A. హాలు, మాగుంట బొమ్మ సెంటర్, నెల్లూరు.

అవార్డు గ్రహీతలు

శ్రీ రావి రంగారావు, ప్రముఖ కవి, గుంటూరు.
శ్రీ గుదిబండి వెంకటరెడ్డి
G.V.R. ఆరాధన సమితి అధ్యక్షులు, హైదరాబాద్.
శ్రీ బైస దేవదాస్, నేటినిజం సంపాదకులు, హైదరాబాద్.
డా॥ యస్. గురుప్రసాద్, M.D.D.M. కార్డియాలజిస్ట్, చెన్నై.
డా॥ షేక్ మస్తాన్ బాషా,
M.D. ఆర్థో అసిస్టెంట్ ప్రొఫెసర్, A.C.S.R. Medical College, Nellore.
శ్రీ కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి
ప్రముఖ కవి, చిత్రకారుడు, కనిగిరి.
శ్రీ కోసూరు రత్నం, సంపాదకులు,
విశాలాక్షి సాహిత్య మాసపత్రిక, నెల్లూరు.
శ్రీ అల్లూరు రహీం, Asst. ఎడిటర్, జమీన్ రైతు, నెల్లూరు.
శ్రీ తేళ్ల రవి, మున్సిపల్ కమీషనర్, కొవ్వూరు, వెస్ట్‌గోదావరి.
శ్రీమతి యం.బి.డి. శ్యామల
ఆం.ప్ర. సాంఘిక సంక్షేమ గురుకులం, తాడికొండ, గుంటూరు జిల్లా.
శ్రీమతి మందరపు హైమావతి,
ప్రముఖ కవయిత్రి, విజయవాడ.
శ్రీమతి శాంతిక్రిష్ణ, కవయిత్రి, నెల్లూరు.



అందరూ ఆహ్వానితులే

డా॥ జి. మురళీ ధర్, స్మితి
కార్యదర్శి

గుర్రాల రమణయ్య
అధ్యక్షులు, జి.ఆర్.ట్రస్ట్, నెల్లూరు.

ఆహ్వానించువారు :

డా॥ జి. మురళీ ధర్, స్మితి
శ్రీ గాదిరాజు భాస్కర్ - అరుణ

జి. ప్రభాకర్- జ్యోతి
శ్రీమతి గురిజాల సుజన

గమనిక : కోవిడ్ నిబంధనలు తప్పక పాటించగలరు.

గాలి కాలుష్యంతో తగ్గుతున్న ఆయుర్దాయం

('హెల్త్ ఎఫెక్ట్స్ ఇనిస్టిట్యూట్, వాషింగ్టన్' విడుదల చేసిన తాజా నివేదిక ఆధారంగా)

ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సూచించిన ప్రమాణాలను మించి 93 శాతం భారతీయులు కలుషిత గాలిని పీల్చుతూ ప్రమాదకర వాతావరణంలో జీవిస్తున్నారని అమెరికాలోని వాషింగ్టన్ 'హెల్త్ ఎఫెక్ట్స్ ఇనిస్టుట్యూట్' తాజా అధ్యయన నివేదిక స్పష్టం చేస్తున్నది. కలుషిత గాలి పీల్చడం ద్వారా భారతీయుల సగటు జీవితకాలం లేదా ఆయుర్దాయం 1.5 ఏండ్లు తగ్గుతుందనే దుర్వార్తను కూడా సంస్థ బహిర్గత పరిచింది. 2019లో పియం 2.5 గాలి కాలుష్యంతో దాదాపు 10 లక్షల ప్రజలు మరణించారని అంచనా వేసింది. డబ్ల్యూహెచ్ఓ నిర్దేషించిన పియం 2.5 కాలుష్య పరిమితి వార్షిక సగటు 5 యంజి/సియును దాటి ప్రపంచ మానవాళి అంతా పియం 2.5 కాలుష్యానికి గురి అవుతున్నారని, భారత్‌లో సాలీన సగటు పియం 2.5 పరిమాణం 83 యంజి/సియు (మైక్రోగ్రామ్స్/క్యూబిక్ మీటర్) ఉండడం ప్రజారోగ్యపరంగా అత్యంత ప్రమాదకరమైన అంశమని తెలిపింది.

డబ్ల్యూహెచ్ఓ నిర్దేషించిన ఓజోన్ పరిమాణాన్ని దాటి 40 శాతం ప్రపంచ మానవాళి నివసిస్తున్నారని, ఓజోన్ కాలుష్యం అత్యధికంగా ఉన్న దేశాల్లో భారత్ 9వ స్థానంలో ఉండడం గమనించారు. కాంగో, ఇథియోపియ, జర్మనీ, బంగ్లాదేశ్, నైజీరియ, పాకిస్థాన్, ఇరాన్, టార్కీ దేశాలు ఓజోన్ కాలుష్య జాబితాలో మొదటి 8 స్థానాల్లో నిలువగా, చైనా 10వ స్థానంలో నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా 6.7 మిలియన్ల ప్రజలు గాలి కాలుష్య కారణంగా అంగవైకల్యం లేదా ప్రాణాలు సహితం కోల్పోవడం జరిగిందని తెలుస్తున్నది. పియం 2.5 కాలుష్యంతో ఈజిప్ట్‌లో 2.11 ఏండ్లు, సౌథీ అరేబియాలో 1.91 ఏండ్లు, ఇండియాలో 1.51 ఏండ్లు, చైనాలో 1.32 ఏండ్లు, పాక్‌లో 1.31 ఏండ్ల ఆయుర్దాయం తగ్గుతున్నదని తెలిపారు. నార్వే, స్వీడెన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో గాలి కాలుష్య ప్రభావం స్వల్పంగా ఉందని వివరించారు. వంట చెరుకు, ఘన ఇంధనాలతో వంటలు చేస్తున్న జనాభాలో ఓజోన్, పియం 2.5 గాలి కాలుష్యాలతో జీవితకాలం 1.8 తగ్గుతుందని తేల్చారు. ఇలాంటి ప్రమాదకర గాలి కాలుష్యం సోకిన అల్పాదాయ దేశాల ప్రజలలో జీవితకాలం 2 – 3 ఏండ్ల వరకు కూడా తగ్గవచ్చని అంచనా వేశారు. కాలుష్యంతో వ్యాధులు, అనారోగ్యాలు కలగడం కన్న ఆయుర్దాయం తగ్గడం ప్రమాదకరమైన అంశమని వివరించారు. ఇండియాలోని ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా, బెంగుళూరు, చెన్నై, హైదరాబాదు లాంటి పలు మహానగరాల్లో గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉండడంతో నగరవాసుల ప్రాణాలు, ఆరోగ్యాలు గాల్లో దీపాలవుతున్నాయని మనకు తెలుసు. గాలి కాలుష్యాన్ని అదుపు చేయడంలో సఫలీకృతం అయితే ప్రజారోగ్యం, సగటు జీవితకాలం, ఆరోగ్యకర సమాజం, సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందనడంలో అతిశయోక్తి లేదు.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

విజయ ఊరేగింపులకు సంబంధించిన మార్గదర్శకాలు

న్యూఢిల్లీ, మార్చి 10:భారత ఎన్నికల సంఘం గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్ శాసనసభలకు 8 జనవరి 2022న సాధారణ ఎన్నికలను ప్రకటించింది. ఎన్నికల ప్రకటనతో పాటు, కోవిడ్ కాలంలో విజయోత్సవ ఊరేగింపులతో సహా ఎన్నికల యొక్క వివిధ అంశాలను నియంత్రించడానికి కమిషన్ సవరించిన విస్తృత మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. తాజా ఎన్నికల సమయంలో కోవిడ్ పరిస్థితి మెరుగుపడినందున, కమిషన్ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను క్రమంగా సడలించింది. ఈ ఎన్నికలు జరుగిన రాష్ట్రాల్లో కోవిడ్–19 యొక్క ప్రస్తుత స్థితిని వీక్షిస్తూ, కౌంటింగ్ సమయంలో మరియు తర్వాత విజయ ఊరేగింపులపై మార్గదర్శకాలను సడలించాలని కమిషన్ నిర్ణయించింది. విజయోత్సవ ఊరేగింపులపై నిషేధాన్ని ఉపసంహరించుకుంది. అయితే ఈ సడలింపు ఎస్‌డీఎంఏ యొక్క ప్రస్తుత సూచనలకు మరియు సంబంధిత జిల్లా అధికారులు విధించిన నివారణ చర్యలకు లోబడి ఉంటుంది.

కియా పరిశ్రమలో గ్యాస్ లీక్.. ఇంజినీర్ మృతి

అమరావతి, మార్చి 11:అనంతపురం జిల్లా పెనుకొండ సమీపంలో ఉన్న కియా పరిశ్రమకు అనుబంధంగా ఉన్న హుండాయ్ పరిశ్రమలో గ్యాస్ లీకై ఒక వ్యక్తి మృతి చెందగా మరొకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో చికిత్స కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. నిన్న రాత్రి కియా ప్రధాన ప్లాంట్‌లో ఉన్న హుండాయ్‌లో మెకానికల్ ఇంజనీర్లు అయ్యప్పన్, పాషా విధులకు హాజరయ్యారు. శుక్రవారం తోటి ఉద్యోగులు వెళ్లి చూసే వరకే వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో అయ్యప్పన్ మృతి చెందినట్టు గుర్తించారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న పాషాను మెరుగైన చికిత్స నిమిత్తం పాషాను అనంతపురం తరలించారు. ఘటనపై విచారణ పెనుకొండ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై యాజమాన్యం ప్రకటన చేయాల్సి ఉంది.

రేవంత్ రెడ్డికి పీసీసీ ఎందుకిచ్చారు?: హైకమాండ్ పై కోమటిరెడ్డి ఫైర్

హైదరాబాద్, మార్చి 11:కాంగ్రెస్ హైకమాండ్ తీరుపై సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన పార్టీ నుంచి వచ్చిన వారికి అధ్యక్ష పదవి ఇస్తే ఎలా అని ఆయన ప్రశ్నించారు. అధిష్టానం తప్పుడు నిర్ణయం తీసుకుంది కాబట్టే మేము సైలెంట్ గా ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ లో సరైన సమయంలో సరైన నిర్ణయాలు జరగడం లేదన్నారు. తెలంగాణ కోసం కొట్లాడింది తాము అని, కొత్తగా వచ్చినవారికి పదవులు ఇస్తే..30 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని ఉన్న మా పరిస్థితి ఏంటి? అని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన కాంగ్రెస్ వాదులకు పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పుడే పార్టీ బాగుపడుతుందని, తెలంగాణలో బతికి బట్ట కడుతుందని అభిప్రాయపడ్డారు. లేదంటే కాంగ్రెస్ నష్ట పోతుందని తెలిపారు. అధ్యక్ష పదవి కోసం హైకమాండ్ ముందు నిర్ణయం తీసుకుని, తర్వాత ఏదో అభిప్రాయం తీసుకున్నట్లు యాక్ట్ చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి పిసిసి ఇవ్వాల్సిన అవసరం ఏముంది? అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఎల్లయ్య మల్లయ్య అభిప్రాయం తీసుకుని అధ్యక్షుని నియమిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ధరణి డేటా భద్రతపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 11:తెలంగాణలో ధరణి వెబ్‌సైట్ నిర్వహణ ఫిలిప్పిన్స్ అనే ప్రైవేటు కంపెనీకి ఇచ్చారని అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ధరణి డేటా ఓ ప్రైవేటు కంపెనీలో ఉండడం శ్రేయస్కరం కాదని చెప్పారు. ఈ మేరకు చట్టవిరుద్ధ కార్యక్రమాలకు ధరణిని వాడుకునే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇటిక్యాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని 500 ఎకరాల స్థలం ధరణిలో కనబడట్లేదని.. వెబ్‌సైట్, సర్వర్ కొందరికే ఉపయోగపడేలా ఉన్నాయని తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మన డేటా, సర్వర్ ప్రభుత్వ చేతిలోనే ఉండాలని కోరారు. భూదాన్ భూములపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.

సాహిత్యం మన సంస్కృతికి దర్పణం

న్యూఢిల్లీ, మార్చి 11:సాహిత్యోత్సవ్– పేరిట జాతీయ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అక్షరోత్సవం ఈ రోజు ఢిల్లీలో ప్రారంభమైంది 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవ సంబరాల్లో భాగంగా ఈ సంవత్సరపు అక్షరోత్సవాన్ని నిర్వహిస్తున్నారు

సాహిత్య అకాడమీ ఎగ్జిబిషన్.ను కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ సహాయమంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ ప్రారంభించడంతో ఈ ఉత్సవం ఘనంగా మొదలైంది. సాహిత్య అకాడమీ గత ఏడాది సాధించిన విజయాలను, నిర్వహించిన కార్యక్రమాలను తెలియజెప్పేలా ఈ ఎగ్జిబిషన్.కు రూపకల్పన చేశారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ మాట్లాడుతూ,..సాహిత్యం మన సంస్కృతిని చూపించే దర్పణం వంటిందని అన్నారు. మనం ఆలోచించడం, రాయడం మొదలు పెట్టినప్పటినుంచి, లేదా మానవ నాగరకత మొదలైనప్పటి నుంచి సాహిత్యం ఒక దర్పణంలా పనిచేస్తూ వస్తోందన్నారు. "భాష అనేది భావ వ్యక్తీకరణకు మాధ్యమం. విభిన్న భాషల్లో రచించిన పుస్తకాలను, గ్రంథాలను అకాడమీ ఎగ్జిబిషన్.లో మనం చూడవచ్చు. ఇక, నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన ప్రస్తుత తరుణంలో మనం దేహం, మనసు, ఆత్మ, మేధస్సులకు చాలా ప్రాముఖ్యం ఉంది. ప్రస్తుత అవసరాలకు తగినట్టుగా సాహిత్య అకాడమీ కూడా పరివర్తన చెందాల్సిన అవసరం ఉంది." అని ఆయన అన్నారు. "మన సాహిత్యంలో తలెత్తే మార్పులను మనం తప్పనిసరిగా అంగీకరించాల్సిందే" అని ఆయన అభిప్రాయపడ్డారు. 21వ శతాబ్దం భారతదేశానికే సొంతం కావాలని, 21వ శతాబ్దం మనదే అవుతుందన్న నమ్మకం కూడా ఉందని కేంద్రమంత్రి మేఘ్వాల్ అన్నారు.

సాహిత్యోత్సవ్ సందర్భంగా "యువ భారత్ ఆవిర్భావం" పేరిట రవీంద్ర భవన్ పచ్చిక బయలులో ఈ రోజు ఉదయం పదిన్నరనుంచి జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సాహిత్య అకాడమీ గుర్తింపు పొందిన 24 భారతీయ భాషలకు ప్రాతినిధ్యం వహించే 26మంది రచయితలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రముఖ అస్సామీ రచయత యోషే దోర్జీ తోంగ్చీ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం "భారతీయ భాషల్లో ప్రచురణ ప్రక్రియపై జరిగిన ప్యానల్ చర్చ"లో విభిన్న భాషలకు చెందిన ప్రముఖ ప్రచురణ కర్తలు, రచయితలు పాలుపంచుకున్నారు.

వీటికి తోడుగా మార్చి 11వ తేదీన, రవీంద్ర భవన్ పచ్చిక బయలులో "గిరిజన రచయితల సమావేశం' ఉదయం పది గంటలనుంచి నిర్వహించనున్నారు. 24 భాషలకు ప్రాతినిధ్యం వహించే పలువురు సాహితీవేత్తలు ఈ సమావేశంలో పాల్గొంటారు. బాల్టి భాషలో ప్రముఖ కవి అయిన అఖోన్ అస్టర్ అలీ బష్రాత్ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

మార్చి11వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరగనున్న మరో కార్యక్రమంలో ప్రతిష్టాత్మక సాహిత్య అకాడమీ పురస్కారాలను 24మంది అవార్డు విజేతలకు ప్రదానం చేస్తారు. కోపర్నికస్ మార్గ్.లో ఉన్న కామనీ ఆడిటోరియంలో అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది. ప్రముఖ మరాటీ కవి, విమర్శకుడు డాక్టర్ బాలచంద్ర నేమాడే ముఖ్య అతిథిగా పాల్గొని, అవార్డులను ప్రదానం చేస్తారు.

అకాడమీ అవార్డు అందుకోనున్న 24మందీ ఉదయం పదిగంటలకు రవీంద్ర భవన్ పచ్చి బయలులో ప్రారంభమయ్యే రచయితల సమావేశంలో పాల్గొంటారు. అకాడమీ అవార్డుకు ఎంపికైన రచనలను సృష్టిలో తాము చవిచూసిన అనుభవాలను వారు ఈ సమావేశంలో సదస్యులతో పంచుకుంటారు. "భారతదేశంలో 1947నుంచి నాటక ప్రక్రియ పరిణామాలు" అనే అంశంపై అదే రోజున మధ్యాహ్నం 2.30కి ఒక చర్చాగోష్టి జరుగుతుంది. రంగస్థల ప్రముఖుడు భాను భారతి ప్రారంభించే ఈ చర్చాగోష్టికి సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ కంబార్ అధ్యక్షత వహిస్తారు.

సాహిత్యోత్సవ్ లో భాగంగా మార్చి 13నుంచి 15 వరకూ 3 రోజులపాటు జాతీయ స్థాయి సదస్సు జరుగుతుంది. "భారతీయ స్వాతంత్ర్య ఉద్యమంపై సాహిత్యం ప్రభావం" పేరిట నిర్వహించే సదస్సు అకాడమీ ఆడిటోరియంలో 13న తేదీ ఉదయం పదిన్నరకు మొదలవుతుంది. సదస్సును ప్రముఖ హిందీ రచయిత, సాహిత్య అకాడమీ పరిశోధకుడు డాక్టర్ విశ్వనాథ్ ప్రసాద్ తివారీ ప్రారంభిస్తారు. ప్రముఖ పండితుడు డాక్టర్ హరీష్ త్రివేది ప్రధానోపన్యాసం ఇస్తారు. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన 42మంది సాహితీవేత్తలు, పండితులు ఈ సదస్సులో పాల్గొంటారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంపై సాహిత్య ప్రభావాన్ని వివరించే వివిధ అంశాలతో వారు తమ అధ్యయన పత్రాలను సమర్పిస్తారు.

ఇక, "1947నుంచి భారతీయ భాషల్లో వచ్చిన కాల్పనిక సాహిత్యం, వైజ్ఞానిక కాల్పనిక రచనలు" అన్న అంశంపై అదే రోజున మధ్యాహ్నం రెండున్నర నుంచి ఒక చర్చాగోష్టి జరుగుతుంది. ప్రముఖ రచయిత దేవేంద్ర మేవాడీ ఈ గోష్టిని ప్రారంభిస్తారు. రవీంద్ర భవన్ పచ్చిక బయలులో జరిగే ఈ కార్యక్రమంలో జగద్గురు రామానందాచార్య స్వామి రామభద్రాచార్యకు సాహిత్య అకాడమీ ఫెలోషిప్పును అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ కంబార్ ప్రదానం చేస్తారు.

ఇక,.. "సమాచార సాధనాలు, పత్రికలు– సాహిత్యం" అనే అంశంపై ఒక ప్యానెల్ చర్చా కార్యక్రమాన్ని మార్చి 14 ఉదయం పదిన్నరకు నిర్వహిస్తారు. ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ వేణుధర్ రెడ్డి ఈ చర్చా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ప్రముఖ మరాటీ రచయిత విశ్వాస్ పాటిల్ అధ్యక్షత వహిస్తారు. దైనిక్ జాగరణ్ సాహిత్య సంపాదకుడు రాజేంద్ర రావు గౌరవ అతిథిగా పాల్గొంటారు. అదే రోజున మధ్యాహ్నం రెండున్నరకు "ట్రాన్స్ జెండర్ కవుల సమావేశం" మొదలవుతుంది. సాహిత్య అకాడమీ అధ్యక్షుడు ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ప్రముఖ గుజరాతీ కవి డాక్టర్ వినోద్ జోషీ గౌరవ అతిథిగా హాజరవుతారు.

మార్చి 15వ తేదీన ఉదయం 11 గంటలకు "పూర్వోత్తరి: ఈశాన్య, ఉత్తరాది రచయితల సమావేశం" మొదలవుతుంది. ఈ సమావేశాన్ని ప్రముఖ హిందీ కవి డాక్టర్ అరుణ్ కమాల్ లాంఛనంగా ప్రారంభిస్తారు. ప్రముఖ అస్సామీ రచయిత డాక్టర్ ధ్రువ జ్యోతి బోరా గౌరవ అతిథిగా హాజరవుతారు. అదే రోజున, మధ్యాహ్నం రెండున్నరనుంచి "సాహిత్యం–మహిళా సాధికారత" అనే అంశంపై చర్చాగోష్టిని ప్రముఖ ఆంగ్ల రచయిత్రి మమాంగ్ దయ్ ప్రారంభిస్తారు. ప్రముఖ బెగాళీ కవయిత్రి అనితా అగ్నిహోత్రి ప్రధానోపన్యాసం చేస్తారు.

సాహిత్యోత్సవం సందర్భంగా సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను ప్రతి రోజూ ఉదయం 10 గంటలనుంచి రాత్రి 7వరకూ నిర్వహిస్తారు.

మహిళా సాధికారతకు దర్పం పట్టే విధంగా మహిళలకు అంకితం చేసిన అమర్ చిత్ర కథ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

న్యూఢిల్లీ, మార్చి 11:కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలకు ఏడాది పూర్తైన సందర్భంగా 2022 మార్చి 2న సాంస్కృతిక మంత్రిత్వ శాఖ 'అమృత్ కల్ కా పెహ్లా సాల్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలను 2021 మార్చి12న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. స్వాతంత్ర్యం సాధించిన తర్వాత దేశం సాధించిన విజయాలను గుర్తు చేసుకుని, దేశ చరిత్ర సాంస్కృతిక విలువలకు గుర్తు చేసే విధంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు జరుగుతున్నాయి. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించి, వారు చేసిన త్యాగాలు గుర్తు చేసే విధంగా ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు నిర్వహిస్తోంది. ఆత్మ నిర్భర్ భారత్ సాధన దిశగా దేశం వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలలో స్ఫూర్తి నింపి భారత్ 2.0 నిర్మాణంలో వారిని భాగస్వాములను చేయాలన్న లక్ష్యంతో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అమలు జరుగుతోంది.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా న్యూఢిల్లీ కన్నాట్ ప్లేస్ లో నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి, కేంద్ర విదేశీ వ్యవహారాలు, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి శ్రీమతి మీనాక్షి లేఖి హాజరవుతారు. అధికారంలో భాగస్వాములుగా ఉన్న మహిళలపై (చట్ట సభలకు ఎన్నికైన మహిళలు) రూపొందించిన అమర్ చిత్ర కథ ప్రత్యేక సంచికను కార్యక్రమంలో ఆవిష్కరిస్తారు. ఆవిష్కరణ కార్యక్రమం తర్వాత ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలపై మల్టీ–మీడియా ప్రదర్శన ఉంటుంది. అమరవీరులకు డిజిటల్ నివాళి– "డిజిటల్ జ్యోత్" వేడుకలలో భాగంగా ప్రారంభించబడుతుంది. సాయంత్రం సునీల్ గ్రోవర్, ధ్వని భానుషాలి, అర్మాన్ మాలిక్ మరియు ఆర్జే మలిష్కా వంటి కళాకారులతో పాటు ప్రముఖ కవి మరియు ప్రదర్శకుడు కుమార్ విశ్వాస్ ప్రత్యక్ష ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలను భౌతిక మరియు వర్చువల్ విధానాల్లో దేశం వివిధ ప్రదేశాలలో నిర్వహిస్తున్నారు. నిర్వహించిన ప్రదర్శనలు, కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభించింది.ప్రజలు వీటిలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 75 వారాల పాటు వేడుకలు నిర్వహించనున్నారు. 12 మార్చి 2021న ప్రారంభమైన ఈ వేడుకలు 15 ఆగస్టు 2023న ముగుస్తాయి.

డీజిల్ ధర ఒకేసారి రూ.75 పెంపు – పెట్రోల్ లీటర్ రూ.254 ..!

న్యూఢిల్లీ, మార్చి 11:రెండు దేశాల యుద్ధం? ధరల పెరుగుతున్నాయ్? అందరూ సిద్ధంగా ఉండండి.. అన్నట్లు ఉంది ఉక్రెయిన్–రష్యా? యుద్ధం. ఈ యుద్ధం అంతర్జాతీయంగా నిత్యావసర సరుకుల ధరలపై ప్రభావం చూపుతున్నాయి. అలాగే ముడి చమురు సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఫలితంగా పలు దేశాల్లో చమురు ధరలు అమాంతం పెరుగుతున్నాయి. ముడిచమురు ధరలకు అనుగుణంగా.. శ్రీలంకలో పెట్రోల్?, డీజిల్ ధరలను భారీగా పెంచింది చమురు విక్రయ కంపెనీ లంక ఇండియన్ ఆయిల్ కంపెనీ (ఎల్?ఐఓసీ). ఇది భారత చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్? అనుబంధ సంస్థ. తాజా ధరల పెంపుతో అక్కడ ఇంధన ధరలు డబుల్? సెంచరీని దాటేశాయి. శ్రీలంకలో లీటర్ డీజిల్‌పై రూ.75(శ్రీలంక రూపాయి), పెట్రోల్‌పై రూ.50 చొప్పున పెంచినట్లు ఎల్ఐఓసీ తెలిపింది. ?దీంతో లీటరు పెట్రోల్? ధర రూ.254కు చేరగా.. లీటర్? డీజిల్ ధర రూ.214కు ఎగబాకింది. శ్రీలంక రూపాయి విలువ భారీగా పతనమైనందున ఎల్?ఐఓసీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. శ్రీలంకలో ఒకే నెలలో ఇంధన ధరలను పెంచడం ఇది మూడోసారి.

విమాన గోపురం స్వర్ణ తాపడానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి రూ. 99,08,454 విరాళం

యాదాద్రి భువనగిరి, మార్చి 11: : శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి దివ్య విమాన గోపురం స్వర్ణ తాపడనికి రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆలోల ఇంద్రకరణ్ రెడ్డి కుటుంబంతో పాటు బంధువుల ఆధ్వర్యంలో రూ. 99,08, 454 విరాళం బ్రహ్మోత్సవాల్లో భాగంగా బాలాలయంలో నిర్వహించిన కల్యాణ వేడుకలో పాల్గొన్న మంత్రి..ఆలయ ఈవో కు చెక్కు నగదును అందజేశారు. అంతకు ముందు స్వామివారి తిరు కల్యాణానికి ప్రభుత్వం తరుపున మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి దంపతులతో కలిసి పట్టువస్త్రాలు సమర్పించారు.

ఇద్దరు సీఎంల రాజీనామా..

హైదరాబాద్, మార్చి 11:ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో పంజాబ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రులు ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇద్దరు సీఎంలు నేడు రాజీనామాలు సమర్పించారు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి పోటీ చేసిన సీఎం చరణ్ జిత్ సింగ్ చన్నీ రెండు చోట్లా ఘోరంగా ఓడిపోయారు. రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రికార్డు సృష్టించింది. మొత్తం 117 సీట్లు పంజాబ్ అసెంబ్లీలో ఆప్ ఏకంగా 92 సీట్లను గెలుచుకుంది. దీంతో చన్నీ పంజాబ్ సీఎం పదవికి రాజీనామా చేశారు.

మరోవైపు ఉత్తరాఖండ్‌లో బీజేపీ అధికారాన్ని నిపులకున్నా.. ఆ పార్టీకే చెందిన సీఎం పుష్కర్ సింగ్ ధామి ఎన్నికల్లో ఓటమి పాలైయ్యారు. దీంతో ధామి కూడా శుక్రవారం సీఎం పదవికి రాజీనామా చేశారు. ఉత్తరాఖండ్‌లో బీజేపీ వరుసగా రెండోసారి విజయం సాధించి చరిత్ర సృష్టించగా, ఖతిమా నుంచి ధామి ఓడిపోయారు. రాజ్‌భవన్ నుంచి వెళ్లిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసే వరకు ఆపద్ధర్మ సీఎంగా కొనసాగాలని గవర్నర్ కోరినట్లు వెల్లడించారు.

ఇది ఇలా ఉంటే.. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్‌లను పరిశీలకులుగా నియమించింది. వారు త్వరలో రాష్ట్రానికి చేరుకుంటారు. ఈ ఇద్దరు పరిశీలకులు సీఎం పదవికి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని తీసుకుంటారని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. ఉత్తరాఖండ్‌లోని మొత్తం 70 స్థానాలకు ఫిబ్రవరి 14న ఒకే దశలో ఎన్నికలు జరిగాయి.

కూలిపోయిన సైనిక హెలికాప్టర్

న్యూఢిల్లీ, మార్చి 11:భారత ఆర్మీకి చెందిన ఓ హెలికాప్టర్ ఈరోజు కూలిపోయింది. జమ్ము కశ్మీర్ లోని గురెజ్ సెక్టార్లో హెలికాప్టర్ కూలిపోయిన ఘటన చోటుచేసుకుంది. గురెజ్ ప్రాంతంలో గాయపడిన ఓ సైనికుడిని తీసుకువచ్చేందుకు వెళ్లిన చీతా హెలికాప్టర్ వాతావరణం అనుకూలించక వెనుదిరిగింది. ఆ తర్వాత కాసేపటికే ఎల్ఓసీ వద్ద ఆ హెలికాప్టర్ ప్రమాదానికి గురై కూలిపోయింది. ప్రమాదానికి గల కారణం ఏంటన్నది తెలియరాలేదని సైనికాధికారులు వెల్లడించారు. గురెజ్ సెక్టార్లోని గుజ్రన్ నల్లా ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. సహాయక బృందాలు ఘటన స్థలికి పయనమయ్యాయి. ఈ ప్రమాదం నుంచి ఎవరైనా తప్పించుకున్నారేమో వెదికేందుకు ప్రత్యేక బృందాలు ఏరియల్ సర్వే చేపడుతున్నాయి.

జగ్గారెడ్డితో రేవంత్ రెడ్డి భేటీ.. ఏం చర్చించారు?

హైదరాబాద్, మార్చి 11:తెలంగాణ కాంగ్రెస్ లో జగ్గారెడ్డి ఫీవర్ ఇంకా తగ్గలేదు. ఆయన పార్టీ వీడేందుకు సిద్ధమవుతున్న వేళ.. ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఎప్పుడు ఎడమొహం పెడమొహంగా ఉంటున్న టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఇవాళ అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వంపై బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్న జగ్గారెడ్డి? నేడు రేవంత్ రెడ్డితో ఎంతో సానుకూల ధోరణితో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశం నేపథ్యంలో సీఎల్పీ కార్యాలయం వద్ద ఇరువురు పరస్పరం ఎదురుపడ్డారు. దాంతో జగ్గారెడ్డి మర్యాదపూర్వకంగా ఆయనను పలకరించారు. అందుకు రేవంత్ ఆత్మీయంగా స్పందించారు. అంతేకాదు జగ్గారెడ్డితో కరచాలనం చేశారు. అనంతరం, రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి 20 నిమిషాలకు పైగా సమావేశం అయ్యారు. అయితే, రేవంత్ తో ఏం చర్చించారన్న విషయం జగ్గారెడ్డి బయటికి పొక్కనివ్వలేదు.

శశికళకు ఊరట.. జైలులో స్పెషల్ ట్రీట్‌మెంట్ కేసులో బెయిలు మంజూరు

జైలులో ఉన్నప్పుడు వీకే శశికళ, ఆమె కోడలు ఇళవరసికి ప్రత్యేక గౌరవం ఇచ్చారన్న విషయంపై నమోదైన కేసులో బెంగళూరులోని అవినీతి నిరోధక శాఖ (ంఅః) కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సుప్రీంకోర్టులో దోషిగా తేలడంతో బె

ఉత్పత్తితో ముడిపడిన ప్రోత్సాహక పథకం కోసం డ్రోన్ పరిశ్రమ రంగం నుంచి దరఖాస్తులు ఆహ్వానించిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, మార్చి 11:ఉత్పత్తితో ముడిపడిన ప్రోత్సాహక పథకం (పిఎల్ఐ) కోసం డ్రోన్ పరిశ్రమ నుంచి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. 2021 సెప్టెంబర్ 30వ తేదీన ప్రభుత్వం ఉత్పత్తితో ముడిపడిన ప్రోత్సాహక పథకం(పిఎల్ఐ)ని ప్రకటించింది. ఈ పథకం కింద మూడు ఆర్థిక సంవత్సరాల కాలంలో 120 కోట్ల రూపాయలను ప్రోత్సాహకాలుగా అందిస్తారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో స్వదేశీ డ్రోన్ ఉత్పత్తి రంగం సాధించిన మొత్తం ఉత్పత్తి తో పోల్చి చూస్తే ప్రభుత్వం ప్రకటించిన మొత్తం రెండింతలు ఎక్కువగా ఉంది. విలువ జోడించిన మొత్తానికి 20% మొత్తాన్ని పిఎల్ఐ గా అందించడం జరుగుతుంది. ప్రస్తుతం అమలులో ఉన్న పిఎల్ఐ పథకాల్లో ఇదే అత్యధిక శాతం. డ్రోన్ మరియు డ్రోన్ భాగాల కొనుగోలు ధర (నికర జీఎస్టీ) నుంచి డ్రోన్‌లు మరియు డ్రోన్ భాగాల అమ్మకాల ద్వారా వచ్చే వార్షిక ఆదాయం (నికర జీఎస్టీ) గా లెక్కించబడుతుంది. డ్రోన్‌లకు అసాధారణమైన ప్రోత్సాహం అందించాలన్న లక్ష్యంతో మూడు సంవత్సరాల పాటు పిఎల్ఐ రేటు 20% వద్ద స్థిరంగా ఉంటుంది.

ప్రభుత్వం ప్రకటించిన పథకం ప్రకారం డ్రోన్ల రంగానికి కనీస విలువ జోడింపు ప్రమాణాన్ని డ్రోన్‌లు మరియు డ్రోన్ భాగాల నికర అమ్మకాలలో 40%గా నిర్ణయించారు. ఇతర రంగాలకు ఈ ప్రమాణం 50%గా ఉంది. డ్రోన్ల ఉత్పత్తి రంగానికి అత్యధిక ప్రోత్సాహం అందించాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఎంఎస్ఎంఈ మరియు అంకుర సంస్థలకు అర్హత సాధారణ నిబంధనల ప్రకారం వర్తిస్తుంది.

పథకం డ్రోన్లకు అవసరమైన సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేస్తున్న సంస్థలకు కూడా వర్తిస్తుంది. ఉత్పత్తిదారుల వార్షిక వ్యయంలో పిఎల్ఐ మొత్తం 25%కి పరిమితం చేయబడింది. దీనివల్ల సంబంధిత ఆర్థిక సంవత్సరంలో ప్రమాణాల మేరకు ఉత్పత్తి సాధించడంలో వెనుకబడిన ఉత్పత్తిదారులకు ప్రయోజనం కలుగుతుంది. తదుపరి సంవత్సరంలో ఉత్పత్తిని పెంచి అంతకు ముందు సంవత్సరం లోటును భర్తీ చేసుకుని పిఎల్ఐ పొందేందుకు ఈ నిబంధన అవకాశం కలిగిస్తుంది.

దరఖాస్తు ఫారమ్ ఒక పేజీ లోనే ఉంటుంది. దీనితోపాటు సంస్థ అధిపతి మరియు చట్టబద్ధమైన ఆడిటర్ జారీ చేసిన సర్టిఫికేట్ ను జత చేయాల్సి ఉంటుంది. కంపెనీల సమూహంలోని ఒకటి కంటే ఎక్కువ కంపెనీలు ఈ ఖఒఎ పథకం కింద వేర్వేరు దరఖాస్తులు అందించవచ్చు. పిఎల్ఐ పథకం కింద అందే ప్రతి దరఖాస్తు విడిగా పరిశీలించబడుతుంది. అయితే, పిఎల్ఐ పథకం కింద అటువంటి దరఖాస్తుదారులకు చెల్లించే పిఎల్ఐ మొత్తం ఆర్థిక వ్యయంలో 25%కి పరిమితం చేయబడుతుంది. దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ 31 మార్చి 2022(

నా గుండె నుంచి రక్తం కారుతోంది : గులాం నబీ ఆజాద్

న్యూఢిల్లీ, మార్చి 11: ఐదు రాష్ట్రాల శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయంపాలవడంతో తన గుండె నుంచి రక్తం స్రవిస్తోందని ఆ పార్టీ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు తననుగ్రాంతికి గురి చేశాయన్నారు. ఒక రాష్ట్రం తర్వాత మరొక రాష్ట్రాన్ని తమ పార్టీ కోల్పోతండటాన్ని చూడటం చాలా ఆవేదన కలిగిస్తోందన్నారు.

"నేనుగ్రాంతికి గురయ్యాను. ఒక రాష్ట్రం తర్వాత మరొక రాష్ట్రంలో మా ఓటమిని చూడటానికి నా గుండె నుంచి రక్తం స్రవిస్తోంది. మేం మా జవసత్వాలన్నిటినీ, మా జీవితాలను పార్టీ కోసం అంకితం చేశాం. లోపాలు, బలహీనతలన్నిటినీ పార్టీ నాయకత్వం గమనిస్తుందనుకుంటున్నాను. వీటి గురించి మా సహచరులు, నేను కొంత కాలం నుంచి మాట్లాడుతున్నాం" అని ఆజాద్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ చెప్పారు.

ప్రస్తుతం రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. తమిళనాడు, మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో ఆ పార్టీ కూటమి ప్రభుత్వాలు ఉన్నాయి. 2014 తర్వాత జరిగిన 45 ఎన్నికల్లో ఐదింటిలో మాత్రమే ఆ పార్టీ విజయాలు సాధించింది. అయినప్పటికీ ఆత్మావలోకనం కనిపించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుపు నేపథ్యంలో కొత్త రక్తానికి చోటు ఇవ్వాలని కాంగ్రెస్ యువ నేతలు కోరుతున్నారు. శశి థరూర్ గురువారం రాత్రి ఇచ్చిన ట్వీట్‌లో, "ఇటీవలి శాసన సభ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌ను నమ్ముకున్నవారందరినీ బాధిస్తున్నాయి. కాంగ్రెస్ సమర్థిస్తున్న భారత దేశ భావనను, దేశానికి ఇస్తున్న పాజిటివ్ అజెండాను పునరుద్ఘాటించవలసిన, ఆ సిద్ధాంతాలను మళ్ళీ రగిలించేవిధంగా, ప్రజలను ప్రేరేపించే విధంగా మన సంస్థాగత నాయకత్వాన్ని సంస్కరించవలసిన సమయం ఆసన్నమైంది. ఒక విషయం సుస్పష్టం - మనం గెలవాలంటే మార్పు అనివార్యం" అని పేర్కొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్ మాట్లాడుతూ, తాను తీవ్రగ్రాంతికి గురయ్యానని తెలిపారు. ఈ ఏడాది చివర్లో హిమాచల్ ప్రదేశ్ శాసన సభ ఎన్నికలు జరగబోతున్నాయని, ఆ రాష్ట్రానికి సరిహద్దుల్లోనే పంజాబ్ ఉందని, చాలా మంది కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టే అవకాశం కనిపిస్తోందని చెప్పారు. ఈ సవాలు గురించి కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలుసా? అని ప్రశ్నించారు. ఒకవేళ తెలిస్తే, ఏమైనా చేస్తున్నారా? అంటూ దీని గురించి నిజంగా తనకేమీ తెలియదన్నారు.

ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, గోవా, మణిపూర్ శాసన సభ ఎన్నికల ఫలితాలు గురువారం వెలువడిన సంగతి తెలిసిందే. పంజాబ్‌లో అధికారాన్ని కోల్పోవడంతోపాటు మిగిలిన రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పుకోదగ్గ స్థాయిలో స్థానాలను సాధించలేకపోయింది. 403 స్థానాలున్న ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు 2 స్థానాలు లభించాయి. 117 స్థానాలున్న పంజాబ్‌లో అధికారాన్ని కోల్పోవడంతోపాటు దారుణంగా దెబ్బతింది. కేవలం 18 స్థానాల్లో మాత్రమే విజయం సాధించగలిగింది. ఉత్తరాఖండ్‌లో 70 స్థానాలు ఉన్నాయి, వీటిలో కాంగ్రెస్‌కు కేవలం 19 స్థానాలు మాత్రమే లభించాయి. 40 స్థానాలున్న గోవాలో ఆ పార్టీకి 12 స్థానాలు లభించాయి. మణిపూర్‌లో 60 స్థానాలకు ఎన్నికలు జరిగాయి, కాంగ్రెస్ 5 స్థానాలకు పరిమితమైంది.

కోవిడ్, వ్యాక్సినేషన్‌లపై మొబైల్ డిజిటల్ వాహనాల ప్రచార రథాలు ప్రారంభం

రంగారెడ్డి, మార్చి 11: ప్రభుత్వం అమలు చేసే వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలలో అవగాహన పెంచాలని జాతీయ గ్రామీణాభివృద్ధి- పంచాయితీ రాజ్ సంస్థ (ఎన్ఐఆర్ డి-పిఆర్) డైరెక్టర్ జనరల్ డా.జి.నరేంద్ర కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లాలో క్షేత్ర స్థాయిలో విలేకరుల కోసం పత్రికా సమాచార కార్యాలయం ఏర్పాటు చేసిన వార్తాలాప్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాల పరిధిలో పలు కార్యక్రమాలు, సామాజిక పరిశోనలు జరుగుతున్నాయని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం జల శక్తి మిషన్ పై 3.5 లక్షల కోట్ల రూపాయల మేర ఖర్చు చేస్తూ ఇంటింటికీ త్రాగునీరు సరఫరా చేస్తోందని, అలాగే గ్రామీణ ప్రాంతాలలో పట్టణ సదుపాయాల కల్పన, ఉపాధి అవకాశాల మెరుగుదల, సామాజిక రంగాలలో సంస్థాగతం గా చోటు చేసుకుంటున్న మార్పుల గురించి ప్రజలకు అవగాహన కల్పించటంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.

పిఐబి దక్షిణాది ప్రాంత డైరెక్టర్ జనరల్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ అభివృద్ధి జర్నలిజంలో పత్రికా సమాచార కార్యాలయం పాత్రను వివరించారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ చేస్తున్న కార్యక్రమాలను ఆయన సవివరంగా పాత్రికేయ మిత్రులకు వివరించారు.కేవలం సంచలన వార్తలే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చేలా వార్తలు రాయాలని కోరారు.అంతకుముందు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన రీజినల్ బ్యూరోచ్ బ్యూరో (ఆర్ఓబీ), స్వాతంత్ర అమృత మహోత్సవం, కోవిడ్ జాగ్రత్తలు, వ్యాక్సినేసన్ లపై శుక్రవారం డిజిటల్ మొబైల్ వ్యాన్ ల ద్వారా ప్రచార కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ లోని ఎన్ఐఆర్ డి పీఆర్ ప్రాంగణంలో డైరెక్టర్ జనరల్ డా. నరేంద్ర కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.

మొబైల్ డిజిటల్ ప్రచార వాహనాల ద్వారా వారం రోజుల పాటు అనగా మార్చి శుక్రవారం నుండి 17వ తేదీ వరకు నిజామాబాద్, కామారెడ్డి, వరంగల్, జనగాం, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి ఇంకా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలలో జన సమ్మర్థం ఎక్కువగా ఉండే ప్రాంతాలు, ముఖ్యంగా - రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, మార్కెట్లు, వ్యాపార కూడళ్ళు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద ప్రజలకు స్వాతంత్ర అమృత మహోత్సవం, కోవిడ్ జాగ్రత్తలు, వ్యాక్సినేసన్ ల గురించి అవగాహన కల్పిస్తాయని తెలిపారు.ఈ వ్యానులు రాష్ట్రంలో పలు ప్రాంతాలలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తి ఘట్టలను, దేశం సాధించిన విజయాలను ప్రచారం చేస్తాయి.

ఎంఎస్ఎంఈ ఛాంపియన్స్ పథకం కింద ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్

న్యూఢిల్లీ, మార్చి 11:ఎంఎస్ఎంఈ ఛాంపియన్స్ పథకం కింద ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ (ఇంక్యుబేషన్, డిజైన్ మరియు ఐపీఆర్) ఉ ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 2022 ని ఈ రోజు కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రి శ్రీ నారాయణ్ రాణే ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ నారాయణ్ రాణే ఆత్మ నిర్భర్ భారత్ సాధనలో ఎంఎస్ఎంఈ ల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు.నూతనంగా ప్రారంభించిన పథకాల సహకారంతో పారిశ్రామికవేత్తలు నూతన కార్యక్రమాలు చేపట్టవచ్చునని అన్నారు.

ఎంఎస్ఎంఈ శాఖ సహాయ మంత్రి శ్రీ శ్రీ భాను ప్రతాప్ వర్మ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ రంగంలో సృజనాత్మకతను ప్రోత్సహించి, రంగంలో అభివృద్ధి సాధించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ కు రూపకల్పన చేశామని తెలిపారు.

ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ ప్రారంభ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ కార్యదర్శి శ్రీ బి.బి.స్వైన్ ముఖ్య ఉపన్యాసం ఇచ్చారు. సృజనాత్మకత కార్యక్రమాలకు ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ వేదికగా ఉంటుందని అన్నారు. ఆలోచలను కార్యరూపంలోకి తెచ్చేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ ద్వారా అందిస్తామని పేర్కొన్నారు. ఆలోచనలు వ్యాపార అంశాలుగా మారినప్పుడు సమాజానికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు.

మూడు ఉప భాగాలను ఆలోచనలను ఒక తాటిపైకి తెచ్చి సమగ్ర, సంపూర్ణ పథకాల రూపకల్పనకు ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ తోడ్పాటు అందిస్తుంది. ఆలోచనలు, రూపకల్పన, పథకాల అమలు, ప్రాజెక్తులకు పేటెంట్ హక్కులు (ఐపీఆర్) అంశాలపై ఏకగవాక్ష విధానంగా ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ అమలు జరుగుతుంది. ఎంఎస్ఎంఈ అభివృద్ధికి దేశంలో అమలు చేస్తున్న కార్యక్రమాలపై ఎంఎస్ఎంఈ లకు అవగాహన కల్పించి అభివృద్ధి సాధించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఇన్నోవేటివ్ స్కీమ్ ద్వారా అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుంది. ఆలోచనలు కార్యరూపం దాల్చి ఆర్థికంగా వెసలుబాటుగా వుండే వ్యాపారాలను ప్రారంభించేందుకు ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ సహకారం అందిస్తుంది. దీనివల్ల ఎంఎస్ఎంఈ రంగంతో పాటు సమాజానికి కూడా ప్రయోజనం కలుగుతుంది. పథకంలో అమలు కానున్న మూడు ఉప భాగాల వివరాలు :-

ఇంక్యుబేషన్: సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించి వెలికి తీయడం ప్రాథమిక లక్ష్యంగా ఈ పథకం అమలు జరుగుతుంది. ప్రాథమిక దశలో ఉన్న ఎంఎస్ఎంఈ లను గుర్తించి వాటిని ప్రోత్సహించి తాజా సాంకేతికతలను అమలు చేసేలా చూసేందుకు పథకం సహకారం అందిస్తుంది. దీనిలో భాగంగా ఒక్క ఐడియా కి 15 లక్షల రూపాయల ఆర్థిక సహకారాన్ని, ప్లాంట్ మరియు యంత్రాల కోసం ఒక కోటి రూపాయలను అందించడం జరుగుతుంది.

డిజైన్: భారతీయ తయారీ రంగం మరియు డిజైన్ నైపుణ్యం/ డిజైన్ రంగాన్ని ఒక ఉమ్మడి వేదిక పైకి తీసుకురావడం లక్ష్యంగా పథకం రెండవ ఉప పథకం అమలు జరుగుతుంది. నూతన ఉత్పత్తుల అభివృద్ధి, నిరంతర మెరుగుదల మరియు ఇప్పటికే ఉన్న/కొత్త ఉత్పత్తులకు విలువ జోడింపు కోసం రియల్ టైమ్ డిజైన్ సమస్యలపై నిపుణుల సలహా మరియు తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాన్ని అందించడం లక్ష్యంగా ఇది అమలు జరుగుతుంది. దీనిలో డిజైన్ ప్రాజెక్ట్ కోసం 40 లక్షల రూపాయలు, మరియు స్టూడెంట్ ప్రాజెక్ట్ కోసం 2.5 లక్షల రూపాయలను అందించడం జరుగుతుంది.

ఐపీఆర్ (మేధో సంపత్తి హక్కులు): ఎంఎస్ఎంఈ లలో మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్ లు) అవగాహనను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుంది

. దేశ ఆర్థిక వ్యవస్థలో సృజనాత్మక మేధో ప్రయత్నాన్ని ప్రోత్సహించడానికి, దేశంలో మేధో సంపత్తి సంస్కృతి ని మెరుగుపరచడం ఈ పథకం యొక్క లక్ష్యం . ఐపీ ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా ఎంఎస్ఎంఈ లు తమ ఉత్పత్తులను వాణిజ్య ఉత్పతులుగా మార్కెట్ లోకి ప్రవేశపెట్టడం, పేటెంట్ హక్కులను పొందేందుకు అవసరమైన సహాయ సహకారాలను పొందుతారు. విదేశీ పేటెంట్ కోసం అయిదు లక్షల రూపాయలు, స్వదేశీ పేటెంట్ కోసం లక్ష రూపాయలు, జిఐ నమోదు కోసం 2.00 లక్షలు, రూ. డిజైన్ రిజిస్ట్రేషన్ కోసం 15,000/-, రీయింబర్స్‌మెంట్ రూపంలో ట్రేడ్‌మార్క్ కోసం రూ.10,000/-.అందించడం జరుగుతుంది.

జాతీయ యువజన పార్లమెంటు ఉత్సవం- 2022 నేషనల్ రౌండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగించిన కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, మార్చి 11:కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడల శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ ఈ రోజు న్యూఢిల్లీ లోని పార్లమెంటు సెంట్రల్ హాల్ లో మూడవ జాతీయ యువజన పార్లమెంటు ఉత్సవం (ఎన్ వై పి ఎఫ్)-2022 నేషనల్ రౌండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగించారు.

యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ సహాయ మంత్రి శ్రీ నిషిత్ ప్రమానిక్ కూడా ఈకార్యక్రమానికి హాజరయ్యారు.యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ కార్యదర్శి శ్రీమతి సుజాతా చతుర్వేది, రాజ్యసభ సెక్రటరీ జనరల్ శ్రీ పి. సి. మోదీ, మంత్రిత్వ శాఖకు, పార్లమెంటు కు చెందిన ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు. లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా 2022 రేపు (మార్చి 11) న ఎన్ వై పి ఎఫ్ ముగింపు కార్యక్రమంలో ప్రసంగిస్తారు. మొదటి ముగ్గురు జాతీయ విజేతలు ముగింపు కార్యక్రమంలో లోక్ సభ స్పీకర్ ముందు మాట్లాడే అవకాశాన్ని పొందుతారు.

శ్రీ అనురాగ్ ఠాకూర్ తన ప్రసంగంలో, "ఈ సంవత్సరం జాతీయ యువజన పార్లమెంటు ఉత్సవం ఇతివత్తం 'న్యూ ఇండియా స్వరం గా మారండి-పరిష్కారాలను కనుగొనండి-విధానానికి దోహదపడండి' అని అన్నారు.

అజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భం గా ఘన వ్యర్థాల నిర్వహణ, ఆకలి నిర్మూలన, , లింగ సమానత్వం, తక్కువ వ్యయం తో పరిశుభ్రమైన ఇంధనం, స్వచ్ఛమైన నీరు, పారిశుధ్యం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని నేను మీ అందరినీ కోరుతున్నాను.కోట్లాది మంది ప్రజల ప్రజల జీవితాలను మార్చగల ఆరోగ్యం, క్రీడలు, మీడియా, రవాణా, మౌలిక సదుపాయాలు, విదేశీ వ్యవహారాల రంగంలో యువత ఏమి చేయగలరు? మానవాళి భవిష్యత్తుకు, 'జీవన సౌలభ్యానికి' వంద కోట్ల మంది ప్రజలు ఎలా దోహదపడగలరు?" అని శ్రీ ఠాకూర్ అన్నారు.

స్వామి వివేకానంద భావజాలాన్ని ముందుకు తీసుకువెళ్తూ, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం లో జాతీయ యువజన పార్లమెంటు ప్రధాన పాత్ర పోషించిందని శ్రీ ఠాకూర్ తెలిపారు.స్వామి వివేకానంద్ భావజాలం నుంచి స్ఫూర్తి పొందడానికి యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మంత్రి కోరారు.

ఆత్మనిర్భర్ భారత్ గురించి మాట్లాడుతూ, ఈ మహమ్మారి సమయంలో ప్రపంచం మొత్తం కష్టపడుతున్నప్పటికీ, భారతదేశం ఈ

పరిస్థితికి తగ్గట్టు ఎదిగిందని, పరిస్థితిని అధిగమించడానికి మనమందరం చేతులు కలిపి పనిచేశామని శ్రీ ఠాకూర్ పేర్కొన్నారు. దీనితో, సరైన దార్శనికత , నాయకత్వంతో, మనం అన్ని ప్రతికూలతలను ఎదుర్కోగలమని ప్రపంచానికి నిదర్శనంగా నిలిచామని అన్నారు. యువత కూడా ఈ సుగుణాన్ని పెంపొందించుకోవాలని , 100 ఏళ్ల స్వతంత్రం నాటికి మన దేశానికి అద్భుతాలు సాధించడానికి ఐకమత్య స్ఫూర్తితో దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపు ఇచ్చారు.

యువత స్ఫూర్తి, భాగస్వామ్యంతోనే దేశానికి పునాది పడుతుందని, దేశాన్ని, సమాజాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లగలిగేది యువతేనని, యువత గతం-భవిష్యత్తు మధ్య వారధి గా దేశానికి వర్తమానం గా నిలుస్తారని మంత్రి పునరుద్ఘాటించారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్కిల్ ఇండియా, ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా వంటి పథకాలను ప్రోత్సహించారని, ఇవి కోట్లాది మంది యువతకు నైపుణ్యాలను అందించడమే కాకుండా బలమైన భారత దేశానికి పునాది వేస్తోందని శ్రీ ఠాకూర్ అన్నారు.యువజన పార్లమెంటు లోని వివిధ రౌండ్ల లో పాల్గొన్న యువత ను కేంద్ర మంత్రి ప్రశంసించారు. జాతీయ యువజనపార్లమెంటు ఫెస్టివల్ 2022 3వ ఎడిషన్‌ఫైనలిస్టులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

దేశం కోసం తమ ఆలోచనలు కలలను వినిపించడానికి యువతకు ఒక వేదికను అందించడం , వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యకలాపాలను ఆకర్షణీయమైన ఇంటరాక్టివ్ ప్లాట్ ఫామ్ లో యువతకు ప్రచారం చేయడం పౌర భాగస్వామ్యం, చర్చల ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడం జాతీయ యువజన పార్లమెంటు లక్ష్యమనిశ్రీమతి సుజాత చతుర్వేది అన్నారు.

నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ (ఎన్ వైపిఎఫ్) రాబోయే సంవత్సరాల్లో ప్రభుత్వ సేవలతో సహా వివిధ కెరీర్ లలో చేరే యువత గొంతు ను వినేందుకు నిర్వహిస్తున్నారు. 2017 డిసెంబర్ 31న ప్రధాన మంత్రి తన మన్ కీ బాత్ ప్రసంగంలో వ్యక్తం చేసిన ఆలోచనకు ఆచరణ రూపమే ఎన్ వై పి ఎఫ్. ప్రధాన మంత్రి ఆలోచన నుండి ప్రేరణ తీసుకొని, ఎన్ వైపిఎఫ్ మొదటి ఎడిషన్ ను జనవరి 12 నుండి ఫిబ్రవరి 27, 2019 వరకు "కొత్త భారతదేశం స్వరం గా ఉండండి -పరిష్కారాలను కనుగొనండి -విధానానికి దోహదపడండి'' అనే ఇతివత్తంతో నిర్వహించారు. ఇందులో మొత్తం 88,000 మంది యువత పాల్గొన్నారు.

ఎన్ వై పి ఎఫ్ రెండవ ఎడిషన్ ను 23 డిసెంబర్, 2020 నుంచి 12 జనవరి, 2022 వరకు వర్చువల్ మోడ్ ద్వారా "యువాహ్- ఉత్సా నయే భారత్ కా" అనే థీమ్ తో నిర్వహించారు. దీనిని దేశవ్యాప్తంగా 23 లక్షల మందికి పైగా యువత ,భాగస్వాములు జిల్లా, రాష్ట్ర ,జాతీయ స్థాయిలో వీక్షించారు.

వర్చువల్ మోడ్ ద్వారా జిల్లా స్థాయిలో 14 ఫిబ్రవరి 2022న ఎన్ వై పి ఎఫ్ మూడవ ఎడిషన్ ప్రారంభమయింది. ప్రేశవ్యాప్తంగా 2.44 లక్షల మందికి పైగా యువత జిల్లా యువజన పార్లమెంటుల్లో పాల్గొన్నారు. తరువాత రాష్ట్ర యువజన పార్లమెంటులు 23 నుంచి ఫిబ్రవరి 27, 2022 వరకు వర్చువల్ పద్ధతి లో జరిగాయి.

రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన ఎనభై ఏడు మంది (87) విజేతలు (62 మంది మహిళలు ,25 మంది పురుషులు) లకు గౌరవ యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి , సహాయ మంత్రి , ఇతర ప్రముఖుల ముందు పార్లమెంటు సెంట్రల్ హాల్ లో హాజరు కావడానికి అవకాశం లభించింది. రాష్ట్ర యువజన పార్లమెంటు (ఎస్ వై పి) విజేతలు ఇరవై తొమ్మిది మంది లోక్ సభ సభ్యులు శ్రీ భర్తృహరి మహతాబ్, డాక్టర్ సత్య పాల్ సింగ్, శ్రీమతి అనూ జే. సింగ్, ఐఆర్ ఎస్ (రిటైర్డ్), సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సీనియర్ సలహాదారు శ్రీ కంచన్ గుప్తా లతో కూడిన నేషనల్ జ్యూరీ ముందు మాట్లాడే అవకాశం లభించింది. మొదటి ముగ్గురు జాతీయ విజేతలకు కూడా 2022 మార్చి 11న ముగింపు కార్యక్రమంలో స్పీకర్, లోక్ సభ ముందు మాట్లాడే అవకాశం లభించింది. జాతీయ స్థాయిలో ముగ్గురు తుది విజేతలకు సర్టిఫికేట్, అవార్డులు (రూ. 2,00,000, రూ. 150,000, రూ. 100,000) మరో రెండు కన్సోలేషన్ బహుమతుల కింద రూ. 50,000 లు ప్రదానం చేస్తారు.

షేర్ మార్కెట్ పేరుతో మోసాలు.. కోట్లలో కొల్లగొడుతున్న కిలాడీ దంపతులు, ఢిల్లీలో అరెస్ట్

వరంగల్, మార్చి 11: షేర్ మార్కెట్ పేరిట మోసాలకు పాల్పడుతున్న దంపతులను వరంగల్ పోలీసులు ఢిల్లీలో పట్టుకున్నారు. నకిలీ కంపెనీ పేరిట పెట్టుబడులను పెట్టించి కోట్లాది రూపాయలను కొల్లగొట్టి ప్రజలను మోసం చేస్తున్నట్టు సైబర్ క్రైం, సుబేదారి పోలీసులు తెలిపారు. వీరి నుండి సుమారు 2.50లక్షల రూపాయల విలువగల 50గ్రాముల బంగారు అభరణాలు, రెండు ల్యాప్ టాప్‌లు, హర్డ్ డిస్కులు, స్పైపింగ్ మిషన్, 8 సెల్ ఫోన్లు, చెక్ బులు, బ్యాంక్ డెబిట్, క్రెడిట్ కార్డులు, స్టాంపులు, కరపత్రాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో కేరళ రాష్ట్రం కొచ్చి జిల్లా ఎర్నాకులానికి చెందిన రేమ్మి రవీంద్రన్ నాయర్ (38), బిజ్జు మాధవన్ (41) ఉన్నారు. వీరితో పాటు గోగుల శ్రీనివాస్ అనే నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి నిందితుల వివరాలు వెల్లడించారు. కేరళ రాష్ట్రానికి చెందిన ఈ కిలాడీ దంపతులు జల్సా జీవనానికి అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని ప్లాన్ చేశారు. షేర్ మార్కెట్ లో పెట్టుబడుల ద్వారా అధికం మొత్తం డబ్బును గడించవచ్చని ప్రజలకు ఆశచూపించారు. పెట్టుబడుల పేరుతో పెద్ద మొత్తంలో డబ్బు వసూళ్లకు పాల్పడ్డారు. ప్రజలను మోసం చేసినందుకు, బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేరళలో పోలీసులు కేసులు నమోదు చేశారు. దీంతో వీరు తమ మకాంను ఢిల్లీకి మార్చి పి.వి.ఆర్ కన్సల్టెన్సీ సర్వీసు ప్రై లిమిటేడ్ అనే బోగస్ సంస్థను ఏర్పాటు చేశారు. తర్వాత హైదరాబాద్, వరంగల్, విశాఖపట్నంతో పాటు ఇతర ప్రధాన నగరాల్లో ఈ సంస్థ తరుపున ప్రతినిధులను ఏర్పాటు చేసుకుని వీరితో పి.వి.ఆర్ కన్సల్టెన్సీ ద్వారా ఆన్ లైన్ షేర్ మార్కెట్లో పెట్టుబడులు పెడితే 4 నుండి 8శాతంవరకు కమిషన్ అందజేయడం జరుగుతుందని నమ్మిస్తున్నారు.

ప్రజలకు తమపై నమ్మకం కలిగేందుకు ముందుగా నిందితులు ప్రజలు పెట్టిన పెట్టుబడికి పెద్దమొత్తం కమిషన్లు చెల్లించేవారు. దీంతో కంపెనీపై నమ్మకం కుదిరిన ప్రజలు పి.వి.ఆర్ కన్సల్టెన్సీ ద్వారా ఆన్లైన్లో నకిలీ కంపెనీల్లో పెద్ద మొత్తంలో డబ్బును పెట్టుబడి పెట్టడం ప్రారంభించారు. దీంతో ఎక్కువ మొత్తంలో తమ బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బు జమ అయిన వెంటనే ఈ కిలాడి దంపతులు బ్యాంకు నుండి డబ్బు డ్రా చేసుకోని ప్రజలను మోసం చేసేవారు. ఇదే రీతిలో హన్మకొండ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ప్రస్తుతం పరారీలో నిందితుడు గోగుల శ్రీనివాస్ ద్వారా ఆన్లైన్ ద్వారా పరిచయం అయ్యాడు. మోసపూరితమైన మాటలతో తమ పి.వి.

మిడ్ మానేరు భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ రిలే నిరాహార దీక్షలు

రాజన్న సిరిసిల్ల, మార్చి 11:(నేటినిజం ప్రతినిధి):మిడ్ మానేరుతో తాము సర్వం కోల్పోయిన తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వేములవాడ అర్బన్ మండలం బిజెపి అధ్యక్షుడు ఎర్రం నర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం వేములవాడ నంది కమాన్ వద్ద రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేశ్ పాల్గొనే నిరాహార దీక్షను ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముంపు గ్రామాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం బాధాకరమని,వారి సమస్యలు పరిష్కరించాలని కోరినప్పుడల్లా స్పెషల్ ఆఫీసర్ ల పేర్లతో కాలయాపన చేస్తున్నారని అన్నారు భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ముంపు గ్రామ సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని వెంటనే ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక అనిల్ , కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుమోహన్ రావు , జిల్లా కార్యదర్శి బుర్ర శేఖర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ ,బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సం టిమహేష్ ,రుద్రారం ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ స్వామిగౌడ్ ,బీజేపీ నాయకులు రాజిరెడ్డి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు .

మారుతీ కార్లపై భారీ డిస్కౌంట్లు..

హైదరాబాద్, మార్చి 11:మారుతీ సుజుకీ ఇండియా హోలీని పురస్కరించుకుని భారీ ఆఫర్లను ప్రకటించింది. కొత్తగా కారును కొనుగోలు చేసే వినియోగదారులకు భారీ తగ్గింపులను అందించనున్నట్లు తెలిపింది. మారుతీ నెక్సా రేంజ్‌పై రూ.10వేలు ఎక్స్ఛేంజ్ బోనస్‌తోపాటు రూ.2వేలు కార్పొరేట్ బోనస్ అందించనుంది. కారు మాన్యువల్ వేరియంట్‌పై రూ.20వేలు తగ్గించనుంది. మారుతీ సియాజ్ మాన్యువల్ వేరియంట్‌పై రూ.10వేల డిస్కౌంట్‌ను ప్రకటించింది.

సెడాన్‌కు సంబంధించి అన్ని వేరియంట్లపై రూ.25వేలు ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.5వేలు కార్పొరేట్ డిస్కౌంట్‌ను ప్రకటించింది. మారుతి సుజుకి ఎస్-క్రాస్ లేటెస్ట్ ఫ్లాగ్‌షిప్ మోడల్ కారు రూ.15వేలు (సిగ్మా, డెల్టా, అల్ఫాట్రిమ్‌లపై) తగ్గింపుతో అందించనున్నారు. జీటా ట్రిమ్‌పై రూ.20వేల క్యాష్ డిస్కౌంట్ ప్రకటించింది.

వేములవాడ కేరళ మోడల్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్

రాజన్న సిరిసిల్ల, మార్చి 11:(నేటినిజం ప్రతినిధి):విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి వారికి సైన్స్ పట్ల ఆసక్తిని అవగాహనను పెంపొందించేలా వేములవాడ పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్ ఆవరణలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సైన్స్ ఫెయిర్ సందర్భంగా గురుత్వాకర్షణ అనే అంశాన్ని ముఖ్య సబ్జెక్టుగా తీసుకొని విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రయోగాలు విశేషంగా ఆలోచింపజేశాయి. గ్రావిటీ దాని ఉపయోగాలు భూగోళం పై దాని ప్రభావం ఎలా ఉంటుంది అనే అంశాలను వివరిస్తూ విద్యార్థులు అనేక ప్రయోగాలను ఈ ప్రదర్శనలో ఉంచారు. సైన్స్ ఫెయిర్ అనంతరం మంచి ప్రతిభ కనబరిచి ప్రయోగాలు తయారు చేసిన వారిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి ఇలాంటి సైన్స్ ఫేయిర్ లు నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని తల్లిదండ్రులు అభినందించారు.

ఆహ్వానం

సలీమ కవిత్వం జవాబు కావాలి పుస్తకావిష్కరణ

16.03.2022, బుధవారం, సా॥ 5 గంటలకు, షోయబ్‌హాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్.

ముఖ్య అతిథి
జూలూరి గౌరిశంకర్, చైర్మన్, తెలంగాణ సాహిత్య అకాడమి

ఆవిష్కర్త
ఎస్.కె. మస్తాన్‌బి, విద్యా రంగారెడ్డి జిల్లా

అతిథులు
శిలాలోలిత, ప్రముఖ కవి
గుడిపాటి, ప్రముఖ కవి, విమర్శకులు
కె. ఆనందాచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సాహితి
అయినంపూడి శ్రీలక్ష్మి, డిప్యూటి డైరెక్టర్, తెలుగు యూనివర్సిటీ
మెర్సీ మార్గరెట్, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత
మానస ఎండ్లూరి, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత
జరీనా బేగం, ప్రముఖ కవి

పుస్తక పరిచయం
ఎం. విప్లవ్ కుమార్, రచయిత

అధ్యక్షత
నస్రీన్ ఖాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ సాహితి

ఆహ్వానం
జి.నరేష్

వందన సమర్పణ
సయ్యద్ ముజాహిద్

తెలంగాణ సాహితి

భారత అభివృద్ధి యానానికి ప్రతీకగా నిలుస్తున్న బాలికలు

బాలికల జీవితాలను కాపాడి వారిని విద్యావంతులను చేయమని ప్రధానమంత్రి అందరినీ ముకుళిత హస్తాలతో యాచిస్తున్నారు. కుమార్తెలను మీ కుటుంబానికి గర్వకారణంగా, జాతికి గౌరవ కారణంగా పరిగణించాలి. కుటుంబానికి పుత్రులు, పుత్రికలు రెండు స్తంభాల వంటి వారు. వారు లేనిదే జీవితం లో అత్యున్నత శిఖరాలకు చేరడం సాధ్యం కాదు.

సరిగ్గా 7 సంవత్సరాల క్రితం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్యానాలోని పాలిపట్ జిల్లా నుంచి బేటీ బచావో-బేటీ పఢావో ప్రచారోద్యమం ప్రారంభించడంలో కొత్త ఉషస్సులు మొదలయ్యాయి. దేశ చరిత్రలో తొలిసారిగా ఎలాంటి రాజకీయ లాభనష్టాల లెక్కలు తావీయకుండా ఒక జాతీయస్థాయి ఉన్నత నాయకుడు ఈ భావాలను ప్రకటించారు.

ఇది దేశ చరిత్రలో సరికొత్త శకానికి నాంది పలికింది. ఎప్పుడూ నానాటికి తీసికట్టుగానే ఉండే లింగనిష్పత్తి ఇప్పుడు మహిళలకు అనుకూలంగా మారిందని జాతాగా జరిగిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే తేల్చి చెప్పడమే ఇందుకు తార్కాణం. గత సర్వే ప్రకారం లింగనిష్పత్తి ప్రతీ వెయ్య మంది పురుషులకు 991 మంది మహిళలుగా ఉంది. లింగ నిష్పత్తిలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామ ప్రాంతాలు మెరుగ్గా నిలిచాయి. లింగ నిష్పత్తి నగరాల్లో ప్రతీ 1000 మంది పురుషులకు 985 మంది మహిళలుండగా గ్రామాల్లో ప్రతీ 1000 మంది పురుషులకు 1037 మంది మహిళలుగా ఉంది. అంతే కాదు, జనన కాలంలో లింగ నిష్పత్తి 2015- 16లో 919 ఆడశిశువులండగా అది 929కి పెరిగింది.

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్ డిసెంబర్ 21న నిర్వహించిన మహిళా సాధికారత కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విషయాన్ని అందరితో పంచు కుం టూ "మాతృ గర్భంలోనే బాలికలను చంపకూడదు. వారు జీవం పోసుకుని ఈ భూమిపైకి రావాలి. అందుకే మేం సమాజంలో చైతన్య కల్పనకు బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమం ప్రారంభించాం. ఫలితంగా దేశం లోని పలు రాష్ట్రాల్లో కుమార్తెల సంఖ్య పెరిగింది. కుమార్తెలు చదువు మధ్యలోనే నిలిపి వేయడానికి వీలు లేదు, వారంతా చదవాలని మేం నిరంతరం ప్రచారం చేశాం.సుకన్య సమృద్ధి యోజన కింద బాలికల కోసం 2.5 కోట్ల ఖాతాలు తెరవడం జరిగింది. బాలికలు పెరిగే సమయానికి వారి కలలు తీర్చే లక్ష్యంతో ఈ ఖాతాలపై వడ్డీరేటు కూడా అధికంగా నిర్ణయించడం జరిగింది" అన్నారు.

భారతమాత ఆకాంక్షలు, కలలు సాకారం చేయడానికి 2014లో మనం చేపట్టిన ఈ చొరవతో దేశంలోని కుమార్తెల నమ్మకానికి కొత్తశక్తిని అందించగలిగాం. బేటీ బచావో, బేటీ పఢావో నినాదం సమాజంలో ప్రతిధ్వనించినప్పుడు సమాజం ఆలోచనలో మార్పు వచ్చింది. బాలికలు జీవించేందుకు కొత్త అవకాశం పొందారు. దాని ఫలితంగానే స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా మహిళల సంఖ్య పురుషుల సంఖ్యను దాటింది. పుత్రికలు సమాజంలో కీలక స్థానం సాధిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంత్రం 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' సాకారం కావడానికి దోహదపడుతున్నారు. ఇప్పుడు సమాజంలో మహిళలు న్యాయబద్ధంగా తమకు దక్కాల్సిన స్థానం తిరిగి పొందుతున్నారు.

(న్యూ ఇండియా సమాచార్ ద్వారా సేకరణ...)

ఏపీ బడ్జెట్ 2022-23: రూ. 2,56,256 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి బుగ్గన

అమరావతి, మార్చి 11: బడ్జెట్ సమావేశాల్లో భాగంగా.. ఏపీ వార్షిక బడ్జెట్ 2022-23ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టారు. తిరువళ్వార్ సూక్తులతో బడ్జెట్ ప్రసంగం మొదలుపెట్టిన మంత్రి బుగ్గన.. బడ్జెట్ వివరాలను సభకు వివరించారు. మధ్యమధ్యలో గురజాడ అప్పారావు, శ్రీశ్రీ కవితలను చదివి వినిపించారు.

విపత్తును ఎదుర్కొన్నప్పుడే మన సామర్థ్యం తెలుస్తుందన్న మంత్రి బుగ్గన.. నీతి ఆయోగ్ విడుదల చేసిన పలు నివేదికల్లో ఏపీకి దక్కిన ఘనత గురించి వివరించారు. సంక్షేమ పథకాల సమర్థవంతంగా అమలు చేయడం.. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రెండింతలు కేటాయింపులు పెంచినట్లు తెలిపారు. కరోనాలాంటి మహమ్మారిని ఎదుర్కొంటూ.. వైఎస్ జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం సమర్థవంతంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించిందని మంత్రి బుగ్గన గుర్తు చేశారు.

ఇక 2022-23 వార్షిక బడ్జెట్ రూ. 2,56,256 కోట్లు గా పేర్కొన్న మంత్రి బుగ్గన.. రెవెన్యూ వ్యయం రూ. 2, 08, 261 కోట్లు, మూల ధన వ్యయం రూ. 47, 996 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 17, 036 కోట్లు, ద్రవ్య లోటు రూ. 48, 724 కోట్లు, జీఎస్‌డీపీ రెవెన్యూ లోటు 1.27 శాతంగా బడ్జెట్‌లో పొందుపర్చారు.

మొత్తం బడ్జెట్ - రూ. 2,56,256 కోట్లు

రెవెన్యూ వ్యయం - రూ. 2,08,261 కోట్లు

మూలధన వ్యయం - రూ. 47,996 కోట్లు

రెవెన్యూ లోటు - రూ. 17,036 కోట్లు

ద్రవ్యలోటు - రూ. 48,724 కోట్లు

వైఎస్సార్ రైతు భరోసా రూ. 3,900 కోట్లు

వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం రూ. 18 వేల కోట్లు

ఎస్సీ సబ్ ప్లాన్ రూ. 18,518 కోట్లు

ఎస్టీ సబ్ ప్లాన్ రూ. 6,145 కోట్లు

బీసీ సబ్ ప్లాన్ రూ. 29,143 కోట్లు

బీసీ సంక్షేమం రూ. 20,962 కోట్లు

మైనార్టీ యాక్షన్ ప్లాన్ రూ. 3,532 కోట్లు

ఈబీసీల సంక్షేమం రూ 6,639 కోట్లు

సోషల్ వెల్ఫేర్ 12,728 కోట్లు

ఈడబ్ల్యూఎస్ రూ. 10,201 కోట్లు

పలు రంగాలకు కేటాయింపులు

వ్యవసాయం: రూ. 11,387.69 కోట్లు.

వైద్య శాఖ 15,384 కోట్లు

పశుసంవర్ధకం: రూ. 1568.83 కోట్లు.

బీసీ సంక్షేమం: రూ. 20,962.06 కోట్లు

రోడ్లు, భవనాల శాఖ రూ. 8,581 కోట్లు

పర్యావరణ, అటవీ: రూ. 685.36 కోట్లు.

ఉన్నత విద్య: రూ. 2,014.30 కోట్లు.

విద్యుత్: రూ. 10,281.04 కోట్లు.

సెకండరీ ఎడ్యుకేషన్: రూ. 27,706.66 కోట్లు.

ఎకానమికల్ బ్యాక్ వర్డ్: రూ. 10,201.60 కోట్లు.

సివిల్ సప్లైస్: రూ. 3,719.24 కోట్లు.

ఫైనాన్స్: రూ. 58,583.61 కోట్లు

జీఏడీ: రూ. 998.55 కోట్లు.

సచివాలయ వ్యవస్థ: రూ. 3,396.25 కోట్లు

మహిళా శిశు సంక్షేమం రూ. 4,382 కోట్లు

క్రీడల శాఖ రూ. 290 కోట్లు

పరిశ్రమల శాఖ రూ. 2,755 కోట్లు

హోంశాఖ 7,586 కోట్లు

సంక్షేమ పథకాల అమలు కోసం..

వైఎస్సార్ పెన్షన్ కానుక -రూ. 18 వేల కోట్లు

వైఎస్సార్ రైతు భరోసా -రూ. 3, 900 కోట్లు

జగనన్న విద్యా దీవెన -రూ. 2, 500 కోట్లు

జగనన్న వసతి దీవెన -రూ. 2, 083 కోట్లు

వైఎస్సార్-పీఎం ఫసల్ బీమా యోజన-రూ. 1, 802 కోట్లు

వైఎస్సార్ స్వయంసహకార సంఘాల(గ్రామీణ) ఉచిత వడ్డీరహిత రుణాలు రూ. 600 కోట్లు

వైఎస్సార్ స్వయంసహకార సంఘాల(అర్బన్) ఉచిత వడ్డీరహిత రుణాలు రూ. 200 కోట్లు

వైఎస్సార్ వడ్డీ రహిత రైతు రుణాలు-రూ. 500 కోట్లు

వైఎస్సార్ కాపు నేస్తం -రూ. 500 కోట్లు

వైఎస్సార్ జగనన్న చేదోడు-రూ. 300 కోట్లు

వైఎస్సార్ వాహన మిత్ర-రూ. 260 కోట్లు

వైఎస్సార్ నేతన్న నేస్తం- రూ. 199 కోట్లు

వైఎస్సార్ మత్స్యకార భరోసా-రూ. 120.49 కోట్లు

మత్స్యకారుల డీజిల్ సబ్సిడీ-రూ. 50 కోట్లు

రైతుల ఎక్స్‌గ్రేషియా-రూ. 20కోట్లు

లా నేస్తం- రూ. 15 కోట్లు

జగనన్న తోడు-రూ. 25 కోట్లు

ఈబీసీ నేస్తం రూ. 590 కోట్లు

వైఎస్సార్ ఆసరా - రూ. 6, 400 కోట్లు

వైఎస్సార్ చేయూత-రూ. 4, 235 కోట్లు

అమ్మ ఒడి-రూ. 6, 500 కోట్లు

సామాజిక సేవారంగంలో కేటాయింపులు:

విద్యకు-రూ. 30, 077 కోట్లు

హౌసింగ్- రూ. 4,791.69 కోట్లు

లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్: రూ. 1,033.86 కోట్లు

వైద్యం-రూ. 15, 384.26 కోట్లు

సామాజిక భద్రత మరియు సంక్షేమం: రూ. 4,331. 85 కోట్లు

క్రీడలు, యువత -రూ. 140.48 కోట్లు

సాంకేతిక విద్య- రూ. 413.5 కోట్లు

పట్టణాభివృద్ధి- రూ. 8,796 కోట్లు

తాగునీరు, పారిశుధ్యం- రూ. 2, 133.63 కోట్లు

సంక్షేమం- రూ. 45,955 కోట్లు - గతేడాది రూ. 27, 964 కోట్లు

మొత్తంగా సామాజిక సేవా రంగాల కోసంః రూ. 1,13,340.20 కోట్లు

(మొత్తంగా బడ్జెట్ లో సామాజిక సేవా రంగానికి 44. 23 శాతం)

ఇవికాకుండా, సాధారణ సేవలకు రూ. 73, 609.63 కోట్లు

వ్యవసాయ అనుబంధ రంగాలుః రూ. 13, 630.10 కోట్లు

ఇంధన రంగంః రూ. 10, 281.04 కోట్లు

జనరల్ ఎకో సర్వీసెస్-రూ. 4,420. 07 కోట్లు

ఇండస్ట్రీ అండ్ మినరల్స్- రూ. 2,755. 17 కోట్లు

ఇరిగేషన్ ఫ్లడ్ కంట్రోల్-రూ. 11, 482.37 కోట్లు

గ్రామీణాభివృద్ధి- రూ. 17, 109.04 కోట్లు

సైన్స్ అండ్ టెక్నాలజీ- రూ. 11.78 కోట్లు

ట్రాన్స్ పోర్టుః రూ. 9, 617. 15 కోట్లు

మొత్తంగా ఆర్థిక సేవల రంగానికిః రూ. 69, 306. 74 కోట్లు(బడ్జెట్ లో 27.5 శాతం)

హరితహారంలో భాగంగా 4 కోట్ల 6 వేల తాటి, ఈత మొక్కలను నాటాం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, మార్చి 11:హరితహారంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా 4 కోట్ల 6 వేల తాటి, ఈత మొక్కలను నాటామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శాసనసభలో మాట్లాడిన మంత్రి శ్రీనివాస్ గౌడ్.. గీత వృత్తి కోసం తెలంగాణ ప్రభుత్వం చేసిన కృషిని కొనియాడారు.

కల్లు ఆయుర్వేద డ్రింక్. నీరా చాలా గొప్ప పానీయం. అన్ని కుల వృత్తుల మీద సీఎం కేసీఆర్‌కు అవగాహన ఉంది. గీత కార్మికులు చనిపోతే 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఐదు రోజుల్లో అందించేందుకు కృషి చేస్తున్నాం. గీత కార్మికుల సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బకాయిలన్నీ మాఫీ చేసినం. తెలంగాణ వచ్చాక గీత వృత్తి కార్మికులను అన్ని రకాలుగా ఆదుకుంటున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా వైన్ షాపుల్లో గౌడ కులస్తులకు రిజర్వేషన్లు కల్పించినం. గత పాలకులు కల్లు గీత వృత్తిని అవమానించారు. ఆర్థికంగా నిలదొక్కుకోకుండా అడ్డుకున్నారు. గత పాలకులు గౌడ వృత్తిని అభివృద్ధి చేయాలని ఎప్పుడూ చూడలేదు.. అని శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు.

పాఠశాల విద్యార్థులకు లైబ్రరీ బుక్స్ అందజేసిన లయన్స్ క్లబ్ బృందం

రాజన్న సిరిసిల్ల, మార్చి 11:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రాపెల్లి శ్రీధర్ విద్యార్థులకు లైబ్రరీ బుక్స్ లను అందజేశారు.అనంతరం బదిలీ పై వెళుతున్న నాంపల్లి స్కూల్ టిచర్స్ ను సన్మానించారు .ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందించే విద్య కోట్లతో కొనలేరని అన్నారు తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు భావి పౌరులుగా తీర్చిదిద్ది సమాజంలో వారిని అత్యున్నతమైన స్థానం లో తీర్చిదిద్దుతారని అన్నారు విద్యార్థులకు మంచి చదువు నేర్పించి వారు విద్యార్థుల గుండెల్లో నిలిచిపోతారని అన్నారు ఈ కార్యక్రమానికి సహకరించి తమ బృంద సభ్యులు తీగల వెంకటేశ్వర రావు డాక్టర్ నాగ రమేష్ వంగపెళ్ళిప్రశాంత్ కి లయన్ మిత్రులకు శ్రీధర్ కృతజ్ఞతలుతెలియజేశారు.తమ పాఠశాలకు విద్యార్థులకు లైబ్రరీ బుక్స్ అందజేసిన లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు విద్యార్థినివిద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు

విదేశాలకు వెళ్లిన విద్యార్థులకు ఉపకార వేతనాలు విడుదల చేయాలి : సీబీఐ మాజీ జేడీ

అమరావతి, మార్చి 11:విదేశాలకు వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థులకు వెంటనే ఇంటర్వ్యూలు నిర్వహించి ఉపకార వేతనాలు విడుదల చేయాలని సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ సీఎం జగన్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిలను కోరారు. ఆయన మాట్లాడుతూ? ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళ్లిన ఏపీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ-పాస్ నమోదు చేయించుకుని జీవో నెం.55 ప్రకారం స్కాలర్ షిప్ హామీపై ఉన్నత విద్యనభ్యసించేందుకు ఎంతోమంది ఏపీ విద్యార్థులు విదేశాలకు వెళ్లారని వివరించారు. అయితే, ఆ విద్యార్థులకు వెంటనే ఇంటర్వ్యూలు నిర్వహించి ఉపకారవేతనాలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఏపీ గురుకుల కాలేజీల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అమరావతి, మార్చి 11: ఆంధ్రప్రదేశ్ తాడేపల్లిలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ప్రవేశాలకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. 2022-23 విద్యా సంవత్సరానికిగాను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలు, ఐఐటీ / నీట్ అకాడమీలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఏపీజీపీసెట్-2022) ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి. ఈ మేరకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదలైంది.

ఈ నోటిఫికేషన్ ప్రకారం, విద్యార్థులు 2022 లో మొదటి ప్రయత్నంలో ూూఅ ఉత్తీర్ణులై ఉండాలి. వారి సంబంధిత జిల్లాల్లోని గురుకుల పాఠశాలలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. తెలుగు మీడియం చదివిన విద్యార్థులు కూడా అర్హులే. విద్యార్థి వయస్సు 2011 ఆగస్ట్ 31 నాటికి 17 సంవత్సరాలు మించకూడదు. ప్రవేశ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు 2022 మార్చి 31 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంట్రెన్స్ ఏప్రిల్ 24న ఉండే అవకాశాలు ఉన్నాయి.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.

నవ్యాంధ్ర రచయితల సంఘం సౌజన్యంతో

విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ వార్షిక మహోత్సవం

గజల్ పుస్తకాల ఆవిష్కరణ మరియు పురస్కారాల ప్రదానోత్సవం

తెలుగు రాష్ట్రాల గజల్ కవులురాసిన 'గజల్ మెహఫిల్' తెలుగు గజళ్ళ సంకలనం

డా॥ పి. విజయలక్ష్మి పండిట్ రాసిన 'రాగరేఖలు'

కళారత్న బిక్కి కృష్ణ రాసిన 'శిథిల వసంతం'

పుస్తకాల ఆవిష్కరణలు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం!

కళారత్న బిక్కి కృష్ణ ప్రధాన కార్యదర్శి విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్

డా॥ పి. విజయలక్ష్మి పండిట్ విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ చైర్మన్

కార్యక్రమం

ఉదయం 10 గం॥లకు

వేదిక: హోటల్ బలాపూర్, విజయవాడ
తేది: 13.3.2022

గజల్ ముషాయిరా

సాయంత్రం 4 గంటలకు

సభాధ్యక్షులు : గౌ॥ కళారత్న బిక్కి కృష్ణ - ప్రముఖ కవి, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు
ముఖ్య అతిథి : గౌ॥ సందమూరి లక్ష్మీపార్వతి - ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమి చైర్మన్
విశిష్ట అతిథి : గౌ॥ డా॥ అనూహ్యా రెడ్డి - చైర్మన్, కోవిదా సహస్రదయ ఫౌండేషన్
మాన్య అతిథి : గౌ॥ వి.డి. రాజగోపాల్ - చైర్మన్, వాల్మీకి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ
ప్రత్యేక అతిథులు : గౌ॥ మందపాటి శేషగిరిరావు - ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్
గౌ॥ డా॥ నాకిశెట్టి శంకర్ - అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం
గౌ॥ యలవర్తి ధనలక్ష్మి, చైర్మన్ - శంకరం వేదిక
గౌ॥ సత్యాజీ - ఎడిటర్, సాహితీ ప్రస్థానం
గౌ॥ రసరాజా - ప్రముఖ గజల్ కవి, సినిగీత రచయిత
గౌ॥ పి. విజయ కుమార్ - ప్రముఖ గజల్ కవి పంతొరకులు
సమీక్షలు : డి.ఎస్.వి. రామశర్మ - చైర్మన్, త్రిదండెం రాజా శాంతిఫౌండేషన్
గౌ॥ రాజా వాసిరెడ్డి మల్లీశ్వర్ - ప్రముఖ గజల్ కవయిత్రి, చైర్మన్, రాజా వాసిరెడ్డి ఫౌండేషన్
గౌ॥ కంఠ బంగార్రాజు - ప్రముఖ కవి

సభాధ్యక్షులు : గౌ॥ కళారత్న బిక్కికృష్ణ - ప్రముఖ కవి, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు
ముఖ్య అతిథి : గౌ॥ శ్రీమతి పిల్లం గోళ్ళ శ్రీలక్ష్మి - ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి చైర్మన్
విశిష్ట అతిథి : గౌ॥ అద్దంకి శ్రీధర్ బాబు - IAS, Executive Director Tobacco Board
మాన్య అతిథి : గౌ॥ డా॥ అనూహ్యా రెడ్డి - NGO's Network International Chairman
ప్రత్యేక అతిథులు : గౌ॥ జి. ఆంజనేయులు - APWJF రాష్ట్ర ప్రధానకార్యదర్శి
గౌ॥ వాత్రేపు వీరలక్ష్మి - ప్రముఖ సాహితీ వేత్త
గౌ॥ యేమినేని వెంకటరమణ - ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు పౌరం నగర అధ్యక్షులు
గౌ॥ ఘంటా విజయ్ కుమార్ - అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మేధావుల పౌరం
గౌ॥ మేడిది వేంకటేశ్వరరావ్ - చైర్మన్ - మేడిది సుబ్బయ్య ట్రస్టు
గౌ॥ డా॥ తూములూరి రాజేంద్ర ప్రసాద్ - అధ్యక్షులు, పట్టభద్ర కళాసీరం

విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన్ జీవన సాఫల్య నగదు పురస్కారాలు

1. సూరారం శంకర్
2. చల్లా రాంబాబు
3. రాజావాసిరెడ్డి మల్లీశ్వరి
4. కళారత్న బిక్కి కృష్ణ
5. రఫుబీర్ ప్రతాప్
6. పి. విజయ కుమార్
7. సుమన ప్రణవ్
8. విజయగోలి
9. వర్సు కొండూరు
10. శ్రీమతి శ్రీవాణి అర్జున్ రాలికి జీవన సాఫల్య జాతీయ పురస్కారం గజల్ గాన కోకిల బిరుదు ప్రదానం
11. సున్నపురాల్ల షణ్ముఖ సాహితి సేవ

ముషాయిరా నిర్వహణ
డి.ఎస్.వి. రామశర్మ ప్రముఖ గజల్ కవి
చైర్మన్, త్రిదండెం రాజా శాంతిఫౌండేషన్

7. ఆర్.వి.ఎస్. శ్రీనివాస్
8. వెన్నెల సత్యం
9. డా॥ దిలావర్
10. బూర దేవదాసు
11. గాయత్రి
12. డా॥ చక్రపాణి
13. దివుకుల శ్రీలక్ష్మి
14. కొమ్ముల సూర్యనారాయణ
15. చయనం అరుణశర్మ
16. కన్నెగంటి వెంకటయ్య
17. స్వప్నకృష్ణ
18. కిలవర్తి దాసినాయుడు
19. డా॥ రాధారాణి
20. సురేంద్ర రొడ్డ
21. మంజాల సూర్య
22. డా. చదలవాడ ఉదయశ్రీ
23. ములుగు లక్ష్మీమైథిలి
24. ఏలేటి నరేశ్ రెడ్డి
25. లలితా ప్రవల్లిక
26. చింతాడ నరసింహమూర్తి
27. నంబూరి సుందరి నాగమణి
28. కవిత
29. గండికోట సూర్యనారాయణ శర్మ
30. వి.వి.బి. కామేశ్వర్
31. సింహాచలం జగన్
32. సుజాత నగేష్
33. శాంతి కృష్ణ
34. శరశ్చంద్ర
35. సౌంపాక సీత
36. అవధానుల గీతావాణి
37. సుబ్బజ్యోత్స్నాదేవి
38. స్వర్ణలత
39. శ్రీవాణిశర్మ
40. సింహాద్రివాణి
41. డా॥ వెన్నెల (స్